RNI No.: TELTEL2015/62825

# తెలంగాణ సేన

TELANGANA SENA TELUGU DAILY

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో

తెలంగాణ సేన దినపత్రికలో పనిచేయుటకు

విలేకరులు కావలెను

జిల్లా రిపోర్టర్ లు, నియోజకవర్గ రిపోర్టర్ లు, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ లు కావలెను.

9959236324 9951247932

PUBLISHED FROM : HYDERABAD

సంపుటి : 11 సంచిక : 48 మంగళవారం 30 - 09 - 2025 ఎడిటర్ : బొమ్మరబోయిన వెంకన్న ముదిరాజ్ అసోసియేట్ ఎడిటర్ : కే రాజేంద్ర ప్రసాద్ పేజీలు : 08 వెల : 2 రూ

## సరూర్ నగర్ భారీ బతుకమ్మకు రెండు గిన్నిస్ రికార్డులు




అతిపెద్ద జానపద నృత్యంగా,

అతిపెద్ద బతుకమ్మగా రికార్డులు

ఒకేసారి 1354 మంది మహిళలతో బతుకమ్మ వేడుక

హాజరైన మంత్రులు సీతక్క, జూపల్లి కృష్ణారావు,

హైదరాబాద్ మేయర్ గద్వాల విజయలక్ష్మి

## ఫిరాయింపు ఎమ్మెల్యేలపై స్పీకర్
# విచారణ ప్రారంభం

- అసెంబ్లీలో కీలక పరిణామం
- బీఆర్ఎస్ టికెట్‌పై గెలిచి కాంగ్రెస్‌లో చేరిన 10 మంది ఎమ్మెల్యేలు
- వీరిపై అనర్హత పిటిషన్ల విచారణ ప్రారంభించిన స్పీకర్
- స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ఆధ్వర్యంలో వ్యక్తిగత విచారణ
- స్పీకర్ ఎదుట హాజరవుతున్న ఎమ్మెల్యేలు, వారి న్యాయవాదులు
- విచారణ నేపథ్యంలో అసెంబ్లీలో అక్టోబర్ 6 వరకు కఠిన ఆంక్షలు



తెలంగాణ రాజకీయాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారిన పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలన్న పిటిషన్లపై కీలక ముందడుగు పడింది. బీఆర్ఎస్ తరఫున గెలిచి అధికార కాంగ్రెస్ పార్టీలో చేరిన 10 మంది శాసనసభ్యుల భవితవ్యాన్ని తేల్చేందుకు అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ విచారణ ప్రక్రియను ప్రారంభించారు. ఈ మేరకు సోమవారం అసెంబ్లీ భవనంలో ప్రత్యేక ట్రిబ్యునల్ ముందు విచారణ మొదలైంది.రాజ్యాంగంలోని పదో షెడ్యూల్ (పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టం) కింద జరుగుతున్న ఈ విచారణకు తొలుత రాజేంద్రనగర్ - మిగతా 2 లో

## 42 శాతం రిజర్వేషన్ వల్ల ఎవరికీ నష్టం జరగదు




- మంత్రి పొన్నం ప్రభాకర్
- స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్‌కు సహకరించాలని విజ్ఞప్తి
- రిజర్వేషన్‌లలో మార్పులు చేసుకోవడానికి
- రాజ్యాంగం అవకాశం కల్పించిందన్న మంత్రి
- న్యాయపరంగా, చట్టపరంగా ముందుకు వెళతామన్న పొన్నం ప్రభాకర్

## పౌరులకు చేరేలా జీఎస్టీ 2.0 ప్రయోజనాలు

- బీజేపీ కార్యకర్తలకు ప్రధాని మోదీ పిలుపు
- ఢిల్లీలో బీజేపీ కార్యాలయాన్ని ప్రారంభించిన ప్రధాని మోదీ
- బీజేపీ నేతృత్వంలోని ఎన్‌డీఏ ప్రభుత్వం దేశంలో సుపరిపాలన అందిస్తోందని, 'అభివృద్ధి, వారసత్వం' అనే మంత్రంతో ముందుకు సాగుతోందని ప్రధాని మోదీ అన్నారు
- బీజేపీ ప్రభుత్వం అధికారం కోసం కాదు, సేవ కోసం ఉందిమా పార్టీ, మా ప్రభుత్వం దేశం, ప్రజల భద్రతకు ప్రాధాన్యత



బీజేపీ నేతృత్వంలోని ఎన్‌డీఏ ప్రభుత్వం దేశంలో సుపరిపాలన అందిస్తోందని, 'అభివృద్ధి, వారసత్వం' అనే మంత్రంతో ముందుకు సాగుతోందని ప్రధాని మోదీ అన్నారు. తదుపరి తరం జీఎస్టీ సంస్కరణల ప్రయోజనాలకు సామాన్య ప్రజలకు చేరాలా చూడాలని పార్టీ కార్యకర్తలను ప్రధాని నరేంద్ర మోదీ కోరారు. ఢిల్లీలో బీజేపీ కార్యాలయ ప్రారంభోత్సవం సందర్భంగా ఆయన తమ పార్టీ కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగించారు."బీజేపీ ప్రభుత్వం అధికారం కోసం కాదు, సేవ కోసం ఉంది. పార్టీ కార్యాలయాలు ఈ భావనను సజీవంగా ఉంచుతాయి. మా పార్టీ, మా ప్రభుత్వం దేశం, ప్రజల భద్రతకు ప్రాధాన్యత ఇచ్చింది. అవినీతికి వ్యతిరేకంగా నిర్ణయాత్మక పోరాటం చేస్తూ, దేశాన్ని మోసాల నుంచి, భారీ కుంభకోణాల నుంచి విముక్తి చేశాం" అని ప్రధాని మోదీ అన్నారు.

- మిగతా 2 లో

## నా స్టాప్ వచ్చింది




- బస్సు దిగి కొత్త మార్గంలో వెళ్లవలసి ఉంది
- చివరిరోజు బస్సులో ప్రయాణించిన సజ్జనార్
- నా బస్సును పార్క్ చేసి తదుపరి సవాల్ దిశగా ప్రయాణం చేయాల్సి ఉందన్న సజ్జనార్
- నా అనుభవాలను త్వరలో వివరణాత్మకంగా పంచుకుంటానని వెల్లడి
- బస్సులో ప్రయాణించి టిక్కెట్ తీసుకున్న సజ్జనార్

నాలుగు సంవత్సరాలుగా టీజీఎస్ఆర్టీసీలో బాధ్యతలు నిర్వర్తించిన అనంతరం, ఇప్పుడు బస్సు దిగి కొత్త మార్గంలో పయనించాల్సిన సమయం ఆసన్నమైందని వీసీ సజ్జనార్ పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఇటీవల భారీగా ఐఏఎస్, ఐపీఎస్‌ల బదిలీలు జరిగాయి. టీజీఎస్ఆర్టీసీ ఎండీగా ఉన్న సజ్జనార్‌ను - మిగతా 2 లో

## నవంబరు నుంచి విద్యుత్ ఛార్జీలు తగ్గింపు

- యూనిట్‌కు 13 పైసల తగ్గింపు ఉంటుందన్న విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్
- ఇప్పటికే విద్యుత్ ఛార్జీలు తగ్గించి మాట నిలబెట్టుకున్నామని వెల్లడి
- జీఎస్టీ సంస్కరణలతో పేద, మధ్య తరగతి ప్రజలకు కలిగే మేలును వివరిస్తూ అక్టోబరు 19 వరకు రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున 'సూపర్ జీఎస్టీ-సూపర్ సేవింగ్స్' కార్యక్రమం



సంస్కరణలు, వ్యవస్థల సమర్థ నిర్వహణతో ప్రజలకు మేలు జరుగుతుందనడానికి జీఎస్టీ సంస్కరణలు, తక్కువ ధరకు విద్యుత్ కొనుగోలు అంశాలే ప్రత్యక్ష ఉదాహరణలని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. గతంలో ఎప్పుడూ ట్రూ అప్ ప్రతిపాదనలే ఉండేవని కానీ తొలిసారి ట్రూ డౌన్ వచ్చేలా చేశామని ఆయన అన్నారు. సమర్థత, అనుభవాలతోనే ఇది సాకారమైందని పేర్కొన్నారు. 'వైఎస్సార్సీపీ ప్రభుత్వం విద్యుత్ రంగాన్ని నాశనం - మిగతా 2 లో

## దుర్గమ్మకు పట్టువస్త్రాలు సమర్పించిన సీఎం చంద్రబాబు దంపతులు

- విజయవాడ దుర్గమ్మను సతీసమేతంగా దర్శించుకున్న సీఎం చంద్రబాబు
- రాష్ట్ర ప్రభుత్వం తరఫున అమ్మవారికి పట్టువస్త్రాల సమర్పణ
- సీఎంకు స్వాగతం పలికిన మంత్రులు ఆనం, కొల్లు రవీంద్ర
- పసుపు, కుంకుమ, గాజులు సమర్పించి ప్రత్యేక పూజలు
- ముఖ్యమంత్రికి వేదాశీర్వచనం అందించిన ఆలయ అర్చకులు
- రూ.25 కోట్లతో 1,500 మంది భక్తులు భోజనం చేసే విధంగా అన్న ప్రసాద భవనం ఆరు నెలల్లో పూర్తవుతుందన్న సీఎం చంద్రబాబు



విజయవాడ దుర్గమ్మ దర్శనార్థం సాధారణ భక్తులకు ప్రాధాన్యం ఇస్తున్నామని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. ఈ మేరకు సీఎం దంపతులు అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించారు. సెప్టెంబర్ 29: ఇంద్రకీలాద్రిపై కొలువైన దుర్గమ్మ దర్శనార్థం సాధారణ భక్తులకు ప్రాధాన్యం ఇస్తున్నామని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. భక్తుల కోసం నిర్మిస్తున్న అన్న ప్రసాద భవనం మరో ఆరు నెలల్లో పూర్తవుతుందని చెప్పారు. సోమవారం ఇంద్రకీలాద్రిపై శ్రీదుర్గామల్లేశ్వర స్వామి వారి దేవాలయంలో కొలువు తీరిన శ్రీదుర్గమ్మకి సీఎం చంద్రబాబు నాయుడు దంపతులు పట్టువస్త్రాలు సమర్పించారు. - మిగతా 2 లో

## 5 వేలు కాదు 50 వేల గుళ్లు కడతాం



- షర్మిలపై యామిని ఫైర్
- టీటీడీ ఆలయాల నిర్మాణంపై షర్మిల వ్యాఖ్యలు
- తీవ్రంగా స్పందించిన బీజేపీ అధికార ప్రతినిధి యామినీశర్మ
- ప్రభుత్వానికి, ధార్మిక సంస్థలకు తేడా తెలుసుకోవాలని హితవు

తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) ఆధ్వర్యంలో దళితవాడల్లో 5 వేల ఆలయాలు నిర్మిస్తామన్న ప్రభుత్వ నిర్ణయంపై ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల చేసిన వ్యాఖ్యలు రాజకీయ దుమారం రేపాయి. షర్మిల తీరుపై బీజేపీ అధికార ప్రతినిధి యామినీశర్మ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ప్రజలు కట్టే పన్నులతో నడిచే ప్రభుత్వానికి, భక్తులు సమర్పించే కానుకలతో నడిచే టీటీడీ వంటి ధార్మిక సంస్థకు - మిగతా 2 లో

## అంతర్వేది వద్ద ఒక్కసారిగా అర కిలోమీటరు వెనక్కి వెళ్లిన సముద్రం




కోనసీమ జిల్లా అంతర్వేదిలో సముద్రం వెనక్కి!

ఏకంగా 500 మీటర్ల మేర అంతర్ముఖం

మోకాళ్ల లోతులో పేరుకుపోయిన ఒండ్రు మట్టి

గతంలో ఇసుక మేటలు, ఇప్పుడు

ఒండ్రు మట్టి మేట వేసిన వైనం

సునామీ భయంతో ఆందోళన

చెందుతున్న స్థానికులు

# సంపాదకీయం

## జయీభవ... విజయీభవ...



'ఏదయా మీ దయా మా మీద లేదు... ఇంత నిర్లక్ష్యమా ఇది మీకు తగదు' అని స్కూలు పిల్లలు... అయ్యవార్లు తమవెంట రాగా ఇంటింటి ముందు పాడటం ముగించి, 'జయీభవ... విజయీభవ' అని గార్తిగా నినదించి, సిద్ధంగా ఉంచుకున్న బాణాలను వాకిలి మీదకు సంధిస్తారు. ఆ బాణాలకు ఆకులు, పువ్వులు కట్టి ఉండటం వల్ల అవన్నీ రాలి వాకిలి ఆకుపచ్చటి కాంతులీనుతుంది. ఏ ఇల్లయినా పచ్చగా బతకడానికి మించిన విజయం ఏముంటుంది సంఘంలో? దసరా ఆకాంక్ష అది.తెలంగాణలో పండగనాడు ఆకులు నిండిన జమ్మికొమ్మను ఊరిలోకి తెచ్చి, నాటి, పూజ చేస్తారు. పూజ చాలాసేపు సాగినా ప్రజలు ఓపికగా ఉండి, ముగిశాక భక్తి ప్రపత్తులతో జమ్మి ఆకులను తీసుకుని, ఒకరికొకరు ఇచ్చుకుని అలాయి బలాయి చెప్పుకుంటారు. ఎంతో సంతోషభరితమైన సన్నివేశం అది. జమ్మి ఆకును 'జమ్మి బంగారం' అంటారు. పాండవులు తమ ఆయుధాలను దాచడానికి యోగ్యంగా భావించిన జమ్మిచెట్టు, జమ్మి ఆకు విజయానికీ, శుభానికీ చిహ్నం. జీవితంలో ఎదురయ్యే అపజయాలను ఎదుర్కొని జయం పొందడం, చెడును తరిమి శుభానికి స్వాగతం చెప్పడం దసరా ఆకాంక్ష.మనిషి పర్యావరణాన్ని కాపాడుకుంటే అది మనిషిని కాపాడుతుంది. భూతలం మీద ఇద్దరిదీ కదా హక్కు. దసరానాడు ఆకాశవాసం చేసే పక్షులకు కృతజ్ఞత చెప్పే ఆనవాయితీ ఉంది. తెలంగాణలో పాలపిట్టను దర్శించడం అత్యంత శుభసూచకం. పండుగ రోజు ఊరి యువకులు ఊరి చుట్టూ తిరుగుతూ, వాగులూ వంకల్లో, అడవుల వరకూ వెళ్లి కొమ్మలపై గుట్టుగా ఉన్న పిట్టలను 'పాలా.. పాలా.. ' అని పిలుస్తూ చప్పట్లు చరిచి ఎగిరేలా చేస్తారు. ఆ ఎగిరిన పక్షుల్లో పాలపిట్టను పోల్చి, దర్శించుకుని సంతోషపడతారు. కాని పాలపిట్ట కనపడటం అంత సులభం కాదు.విజయం మాత్రం సులభంగా దక్కుతుందా? ప్రయత్నం సాగించాలి. ఆశావహ దృక్పథంతో ప్రయత్నం సాగించమని చెప్పేది కూడా దసరా ఆకాంక్ష. తీరొక్క పూలతో బతుకమ్మను అలంకరిస్తే ఆ పూల అమరికలోని సౌందర్యమే కడు శుభసూచకం. పూలు పూసే చెట్లున్నాయంటే ఊరిలో సజీవత, వర్షాలు ఉన్నట్టే. ఇక బతుకమ్మ చుట్టూ తిరిగి పాటలు పాడటం జీవన భ్రమణాన్ని అంగీకరించి కొనసాగించడం. బృందం లేకుండా భ్రమణం సాగదు. సాటి మనిషిని తోడు చేసుకుని జీవనాన్ని జయించమనడం దసరా ఆకాంక్షే.'స్త్రీలతో నాకు భయం లేదు. పురుషుడి చేతిలో మరణం లేని వరమివ్వు' అని కోరాడు మహిషాసురుడు. ఈ పురుష అహమే మహిషత్వం. పశుత్వం. అందుకే శక్తి స్వరూపిణి అయిన జగన్మాత తొమ్మిది రోజులు పద్దెనిమిది బాహువులతో మహిషాసురుడిపై విరుచుకుపడింది. మహిషారుసురుడిని అంతమొందించడం అంటే పురుషాహంకారాన్ని అంతమొందించడం. కాని మనిషి గుణంలో మరుపు ఉంటుంది. వెనుకటి పాఠాలను మరచి పాత పాటనే పాడుతుంటుంది. అందుకే ప్రతి ఏటా నవరాత్రులు వస్తాయి. ప్రతి ఏటా స్త్రీ శక్తిని చాటుతాయి. ప్రతి ఏటా మనిషిలోని సకల అహాలను హెచ్చరిస్తాయి. ప్రకృతి ముందు మనిషి శక్తి ఏపాటి?కాస్తంత వినమ్రుడవై ఉండటం కూడా విజయమే అని చాటడం దసరా ఆకాంక్ష. పిల్లా పాప, చెట్టూ చేమా, గోడ్డూ గోదాలతో ఆకాశం నుంచి కురిసే వాన, భూమిన పండే పంట... వీటితో సుఖంగా బతకవలసిన మనిషి... అలా బతికేందుకు విశ్వగతులు, ప్రకృతి శక్తులు సకల సహకారాలు అందిస్తుండగా తల ఎగరేస్తూ తనకు తానే ఎన్నో మహిషాసురులను సృష్టించుకుంటున్నాడు. గిల్లికజ్జాలు, తకరార్లు, ఆధిపత్య ధోరణి, ఈరత్య్ర, అసూయ, ఆడంబరం, విద్వేషం, తీవ్ర వ్యసనాలు, మూఢ విశ్వాసాలు, మూక స్వభావం... ఎన్నెన్ని ఇవాళ పచ్చటి ఇంటికి నిప్పు పెడుతున్నాయో, స్వీయ మనోదేహాలకు ఖేదం కలిగిస్తున్నాయో నిత్యం ప్రసార మధ్యమాలు చూపుతూనే ఉన్నాయి. అయినా సరే దున్నపోతు మీద వర్షం కురిసినట్టే ఉంటోంది.వివేచన లేని చోట అసురత్వం, అసురత్వం వెంట చీకటి, చీకటి నుంచి ఓటమి, ఓటమి నుంచి దుఃఖం ఈ జీవన భ్రమణమా? తీరొక్క పూల బతుకమ్మ పాట వంటి జీవన భ్రమణమా? ఏది కావాల్సింది? హేతువు కలిగిన హితంలోకి, వికాసానికి పాదుకొలిపే జ్ఞానంలోకి మనిషి జాగరూకుడై నడిచిననాడు, పుస్తకాన్ని జమ్మి బంగారంలా పంచుకున్ననాడు... ప్రతి జాతి ముంగిట్లోకి, ప్రతి ఇంటి వాకిట్లోకి విజయాలు పిల్లల నవ్వుల్లా వచ్చి పడతాయి. ధ్వానాలు వెల్లువెత్తుతాయి. జయీభవ... విజయీభవ!

## 5 వేలు కాదు.. 50 వేల గుళ్లు కడతాం

**మొదటిపేజీ తరువాయి** - మధ్య ఉన్న తేడాను షర్మిల ముందుగా గ్రహించాలని ఆమె చురకలంటించారు.యామినీశర్మ మాట్లాడుతూ.. "దళితవాడల్లో 5 వేల ఆలయాల నిర్మాణం గురించి చెప్పగానే షర్మిలకు సమాజసేవ, అభివృద్ధి గుర్తుకొచ్చాయి. మేం 5 వేలే కాదు, అవసరమైతే 50 వేల ఆలయాలు నిర్మించుకుంటాం. దాని గురించి మాట్లాడటానికి మీకేం హక్కు ఉంది?" అని సూటిగా ప్రశ్నించారు. భక్తులు హుండీలో వేసిన సొమ్మును టీటీడీ ధూపదీప నైవేద్యాలకు, హిందూ ధర్మ ప్రచారానికి వినియోగిస్తుందని ఆమె స్పష్టం చేశారు.హిందూ ఆలయాల నిర్మాణానికి ప్రభుత్వ నిధులను ఏమాత్రం తీసుకోవడం లేదని, పైగా దేవాదాయ శాఖ ద్వారా ప్రభుత్వమే ఆలయాల నుంచి పన్నులు వసూలు చేస్తోందని యామిని గుర్తుచేశారు. టీటీడీ ఇప్పటికే ఎన్నో ప్రజా సంక్షేమ కార్యక్రమాలను నిర్వహిస్తోందని తెలిపారు. "సమాజంపై అంత ప్రేమ ఉంటే, ముందు మీ ఆస్తులన్నీ ప్రజలకు రాసివ్వండి" అంటూ షర్మిలకు ఆమె సవాల్ విసిరారు.అలాగే, రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) గురించి మాట్లాడే హక్కు షర్మిలకు లేదని యామిని అన్నారు. దశాబ్దాలుగా కాంగ్రెస్ పార్టీ దళితులను కేవలం ఓటు బ్యాంకుగానే పరిగణించిందని, వారి అభివృద్ధిని ఏనాడూ పట్టించుకోలేదని ఆమె తీవ్రంగా విమర్శించారు.

## నా స్టాప్ వచ్చింది

**మొదటిపేజీ తరువాయి** - హైదరాబాద్ సీపీగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం నియమించింది. ఈ నేపథ్యంలో సజ్జనార్ 'ఎక్స్' వేదికగా స్పందించారు."ప్రయాణాలు ఆగిపోవచ్చు, కానీ ప్రయాణికులు ముందుకు సాగుతూనే ఉంటారు. ఇప్పుడు నా బస్సును పార్క్ చేసి తదుపరి సవాల్ దిశగా ప్రయాణం వేగవంతం చేయాల్సిన సమయం వచ్చింది. టీజీఎస్ఆర్టీసీకి డ్రైవర్లు, కండక్టర్లు జీవనాడి. అంకితభావంతో పనిచేసిన ప్రతి ఉద్యోగికి, ప్రయాణికుడికి నా హృదయపూర్వక కృతజ్ఞతలు" అని ఆయన పేర్కొన్నారు. త్వరలో టీజీఎస్ఆర్టీసీలో తన అనుభవాలను వివరణాత్మకంగా పంచుకుంటానని సజ్జనార్ తెలిపారు.

**సాధారణ ప్రయాణికుడిలా బస్సులో ప్రయాణించిన సజ్జనార్**

టీజీఎస్ఆర్టీసీ ఎండీగా తన చివరి రోజున వీసీ సజ్జనార్ ప్రజారవాణాపై తన అనుబంధాన్ని చాటుకుంటూ ఆర్టీసీ బస్సులో ప్రయాణించారు. సాధారణ ప్రయాణికుడిలా లక్డీకాపుల్-టెలిఫోన్ భవన్ బస్టాండ్ నుంచి బస్ భవన్ వరకు 113 %×/వీ% రూట్ బస్సులో ప్రయాణించారు. యూపీఐ ద్వారా చెల్లింపు చేసి కండక్టర్ వద్ద టికెట్ తీసుకున్నారు. అనంతరం ప్రయాణికులతో సరదాగా ముచ్చటించారు.

## సరూర్ నగర్ భారీ బతుకమ్మకు రెండు గిన్నిస్ రికార్డులు



**మొదటిపేజీ తరువాయి** - తెలంగాణ సాంస్కృతిక ప్రతీక అయిన బతుకమ్మ పండుగ రెండు గిన్నిస్ రికార్డులను సొంతం చేసుకుంది. హైదరాబాద్‌లోని సరూర్ నగర్ మైదానంలో నిర్వహించిన బతుకమ్మ ఉత్సవం ఈ ఘనత సాధించింది. అతిపెద్ద జానపద నృత్యంగా, అలాగే అతిపెద్ద బతుకమ్మగా ఈ కార్యక్రమం రికార్డు సృష్టించింది.గిన్నిస్ రికార్డు సాధన లక్ష్యంగా సరూర్ నగర్ స్టేడియంలో సోమవారం బతుకమ్మ సంబరాలు నిర్వహించారు. ఈ వేడుకలో భాగంగా 63 అడుగుల ఎత్తయిన భారీ బతుక మ్మను ప్రత్యేకంగా రూపొందించారు. అనంతరం, ఒకేసారి 1354 మంది మహిళలు బతుకమ్మ ఆడారు. ఈ కార్యక్ర మంలో మంత్రులు సీతక్క, జూపల్లి కృష్ణారావు, హైదరాబాద్ మేయర్ గద్వాల్ విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క బతుకమ్మ పాట పాడి అందరినీ అలరించారు.

## విజయవాడ దుర్గమ్మకు పట్టువస్త్రాలు సమర్పించిన సీఎం చంద్రబాబు దంపతులు

**మొదటిపేజీ తరువాయి** - అనంతరం దేవాలయం బయట సీఎం చంద్రబాబు మీడియాతో మాట్లాడుతూ.. రూ.25 కోట్లతో 1,500 మంది భక్తులు భోజనం చేసే విధంగా అన్న ప్రసాద భవనం నిర్మిస్తున్నామన్నారు. రూ. 27 కోట్లతో 3 నెలల్లో ప్రసాదం తయారీ కేంద్ర పనులు పూర్తవుతాయని పేర్కొన్నారు. అలాగే రూ.5.5 కోట్లతో ప్రధాన ఆలయం వద్ద పూజా మండపానికి సంబంధించిన నిర్మాణ పనులు చేపట్టామని సీఎం నారా చంద్రబాబు నాయుడు వివరించారు. ప్రభుత్వం తరఫున దుర్గమ్మ తల్లికి పట్టు వస్త్రాలు సమర్పించడం అదృష్టంగా భావిస్తున్నానన్నారు. రాష్ట్ర ప్రజలకు సుఖ సంతోషాలు అందించాలని అమ్మవారిని కోరుకున్నానని తెలిపారు. దుర్గమ్మ దయతో కృష్ణమ్మ పరవళ్లు తొక్కుతోందని.. దీంతో రాష్ట్రంలోని ప్రాజెక్టులన్నీ జలకళతో ఉన్నాయని సంతోషం వ్యక్తం చేశారు. ప్రజలంతా ఆనందంగా, ఆరోగ్యంగా ఉండాలని.. రాష్ట్ర సంపద పెరగాలని ఆయన ఆకాంక్షించారు. నవరాత్రుల సందర్భంగా ఇప్పటి వరకూ 8 లక్షల మంది భక్తులు.. దుర్గమ్మ వారిని దర్శించుకున్నారని వివరించారు.ఈ రోజు ఒక్క రోజే 1.20 లక్షల మంది భక్తులు.. దుర్మమ్మను దర్శించుకున్నారని పేర్కొన్నారు. అమ్మ వారి దర్శనం కోసం వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా అన్ని రకాల ఏర్పాట్లు చేశామన్నారు. పవిత్రతను కాపాడుతూ.. అధిక మంది భక్తులకు దర్శన భాగ్యం కల్పించేలా ఏర్పాట్లు చేశామని చెప్పారు. ప్రసాదంలో నాణ్యత పెంచామని.. అలాగే వీఐపీ దర్శనాలను క్రమబద్ధీకరించామన్నారు. అయితే అమ్మవారి దర్శనాల్లో అధిక సమయం సాధారణ భక్తులకే కేటాయించామని తెలిపారు.దుర్గమ్మ ఆశీస్సులతో ప్రభుత్వం పలు సంక్షేమ కార్యక్రమాలు చేపడుతోందన్నారు. ప్రజలకు సేవ చేస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను దుర్గమ్మ ఆశీర్వదించాలని కోరుకుంటున్నానని చెప్పారు. 2014-19 మధ్య కాలంలోనే దుర్గ గుడి అభివృద్ధికి చర్యలు తీసుకున్నామని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. నేడు మళ్లీ అభివృద్ధి పనులు చేస్తున్నామని వివరించారు. దాతల సహకారంతో యాగశాల నిర్మిస్తామన్నారు. రూ. 14 కోట్లతో ఎలివేటెడ్ క్యూ కాంప్లెక్స్ వంటి పనులు చేపట్టామని వీటిని ఐదు నెలల్లో పూర్తి చేస్తామని తెలిపారు.2027 గోదావరి, 2028 కృష్ణా పుష్కరాలు కూడా ఘనంగా నిర్వహిస్తామని విశ్వాసం వ్యక్తం చేశారు. ప్రభుత్వం చేసే మంచి పనులకు దుర్గమ్మ దీవెనలుండాలని పేర్కొన్నారు. దసరా సందర్భంగా విజయవాడ ఉత్సవ్ నిర్వహిస్తున్నామన్నారు. దసరా అంటే విజయవాడ గుర్తుకు వచ్చేలా కార్యక్రమాలు చేపట్టామని వివరించారు. తిరుమల కొండపై ఉన్నంత స్థలం.. ఇంద్రకీలాద్రిపై లేదన్నారు. విజయవాడ నగరంలోనే వసతి ఏర్పాటు చేసుకోవాల్సి ఉందని.. అందుకు అనుగుణంగా చర్యలు చేపడుతున్నామని సీఎం వివరించారు. ఆదాయం లేని దేవాలయాలకు ప్రభుత్వం నిధులు అందిస్తుందన్నారు. ప్రముఖ దేవాలయాలకు నగదు కొరవ లేదని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు.నవరాత్రుల్లో భాగంగా విజయవాడ కనకదుర్గమ్మ సోమవారం శ్రీసరస్వతి దేవి రూపంలో భక్తులకు దర్శనమిస్తున్నారు. అలాగే ఈ రోజు మూల నక్షత్రం. అంటే అమ్మవారి జన్మ నక్షత్రం. ఈ నేపథ్యంలో దుర్గమ్మకు సీఎం చంద్ర బాబు దంపతులు ఏపీ ప్రభుత్వం తరఫున పట్టువస్త్రాలు సమర్పి ంచారు. ఈ పట్టువస్త్రాలు సమర్పించేందుకు మధ్యాహ్నం 3.30 గంటలకు సీఎం చంద్రబాబు నాయుడు దంపతులు ఇంద్రకీలాద్రిపై ఉన్న దుర్గమ్మ ఆలయానికి చేరుకున్నారు.ఈ సందర్భంగా మేళ తాళాలు.. మంగళ వాయిద్యాలతో వారికి పూర్ణకుంభంతో వేద పండితులు, ఆలయ అధికారులు, మంత్రులు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా సీఎం దంపతులు అమ్మవారి దర్శనం చేసుకున్నారు. అమ్మవారి దర్శనం అనంతరం ఈ దంపతులకు వేద పండితులు వేద ఆశీర్వచనం ఇచ్చారు. ఆ క్రమంలో అమ్మవారి లడ్డూ ప్రసాదంతోపాటు దుర్గమ్మ చిత్రపటాన్ని చంద్రబాబు దంపతులకు దేవదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి అందజేశారు. సీఎం దంపతులకు స్వాగతం పలికిన వారిలో.. ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశ, నగర పోలీస్ కమిషనర్ రాజశేఖర్ బాబు, ఎంపీ కేశినేని చిన్నితోపాటు పలువురు మంత్రులు ఉన్నారు.

## అంతర్వేది వద్ద ఒక్కసారిగా అర కిలోమీటరు వెనక్కి వెళ్లిన సముద్రం



**మొదటిపేజీ తరువాయి** - కోనసీమ జిల్లా అంతర్వేది వద్ద బంగాళాఖాతం అనూహ్యంగా వెనక్కి తగ్గింది. ఏకంగా 500 మీటర్ల (అర కిలోమీటర్) మేర సముద్రం వెనక్కి వెళ్లడం తీవ్ర కలకలం రేపింది. సముద్రం వెనక్కి వెళ్లిన ప్రాంతమంతా ఇప్పుడు మోకాళ్ల లోతులో చిక్కటి ఒండ్రు మట్టితో నిండిపోయింది.ఈ అనూహ్య పరిణామంతో అంతర్వేది సహా చుట్టుపక్కల గ్రామాల ప్రజలు తీవ్ర భయాందోళనలకు గురవుతున్నారు. గతంలో సునామీ వంటి ప్రకృతి విపత్తులు సంభవించే ముందు ఇలాగే సముద్రం వెనక్కి వెళుతుందని పెద్దలు చెప్పిన మాటలను గుర్తుచేసుకుంటూ ఆందోళన చెందుతున్నారు. సాధారణంగా ఇసుక మేటలు వేసే సముద్ర తీరం, ఇలా ఒండ్రుతో కనిపించడం వారిలో భయాన్ని మరింత పెంచుతోంది.గతంలోనూ అంతర్వేది వద్ద సముద్రం కొన్ని మీటర్ల మేర వెనక్కి వెళ్లిన సందర్భాలు ఉన్నాయని, అప్పుడు ఇసుక మేటలు ఏర్పడ్డాయని స్థానికులు చెబుతున్నారు. కానీ, ఈసారి ఏకంగా అర కిలోమీటర్ దూరం వెనక్కి తగ్గడంతో పాటు, ఒండ్రు మట్టి పేరుకుపోవడం మునుపెన్నడూ చూడలేదని వారు అంటున్నారు. ఈ వింత పరిణామం వెనుక కారణాలు తెలియక స్థానిక మత్స్యకారులు, గ్రామస్తులు ఆందోళనతో అధికారుల స్పందన కోసం ఎదురుచూస్తున్నారు.

## నవంబరు నుంచి విద్యుత్ ఛార్జీలు తగ్గింపు



**మొదటిపేజీ తరువాయి** - చేసింది. ఎక్కువ ధరకు కొనడంతో ప్రజలపై భారం పడింది. కూటమి ప్రభుత్వం రాగానే విద్యుత్ రంగాన్ని గాడిన పెట్టాం. రాష్ట్రంలో ఉన్న విద్యుత్ అవసరాల్ని ముందుగానే సమీక్షించుకొని తక్కువ ధరకు కొనుగోళ్లు చేపట్టాం. దీంతో దాదాపు రూ.వెయ్యి కోట్లు ఆదా అయ్యి ప్రజలపై భారం తగ్గింది' అని తెలిపారు. టీడీపీ ఎమ్మెల్యేలు, ఎంపీలు, నేతలతో ఆదివారం ఆయన టెలికాన్ఫరెన్స్‌లో మాట్లాడారు.'సూపర్ జీఎస్టీ-సూపర్ సేవింగ్స్' : జీఎస్టీ సంస్కరణలతో పేద, మధ్య తరగతి ప్రజలకు కలిగే మేలును వివరిస్తూ అక్టోబరు 19 వరకు రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున 'సూపర్ జీఎస్టీ-సూపర్ సేవింగ్స్' కార్యక్రమం నిర్వహించాలని సీఎం చంద్రబాబు పిలుపునిచ్చారు. ఈ మేరకు కూటమి పార్టీల ప్రజాప్రతినిధులు, నేతలు, కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. 60 వేల సమావేశాలు నిర్వహించి 1.60 కోట్ల కుటుంబాలను కలవాలని సూచించారు. జీఎస్టీ 2.0తో రాష్ట్ర ప్రజలకు రూ.8 వేల కోట్లు ఆదా అవుతుందని వివరించారు. ప్రభుత్వాదాయం తగ్గినా, ప్రజల కొనుగోలు శక్తి పెరుగుతుందని పేర్కొన్నారు. 'సుపరిపాలనలో తొలి అడుగు' తరహాలోనే 'సూపర్ జీఎస్టీ-సూపర్ సేవింగ్స్' కార్యక్రమం చేపట్టాలని, 'యోగాంధ్ర'ను మించి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. "జీఎస్టీ సంస్కరణలు దేశ చరిత్రలో నూతనాధ్యాయం. ఇప్పటికే పారిశ్రామిక, ఆటోమొబైల్, ఫార్మారం గాల్లో వీటి ప్రభావం కనిపిస్తోంది. ద్విచక్ర వాహనాలు, ఏసీలు, కార్ల ధరలు తగ్గాయి" అని తెలిపారు.ఆ బాధ్యత నేతలు, కార్యకర్తలదే : ప్రభుత్వంపై తప్పుడు ప్రచారం చేయడాన్నే వైఎస్సార్సీపీ పనిగా పెట్టుకుందని చంద్రబాబు దుయ్యబట్టారు. "ఆధారాలు లేకుండా తప్పుడు పోస్టులు పెడుతున్నారు. వైఎస్సార్సీపీ నేతలు అసెంబ్లీకి రారు. కానీ మండలిలో మాత్రం డ్రామాలాడతారు. వీళ్ల దుష్ప్రచారాలు, డ్రామాలనూ ప్రజలకు వివరించాలి. ఈ బాధ్యత నేతలు, కార్యకర్తలదే" అని చంద్రబాబు అన్నారు.కాలక్షేపం చేసేవారికి స్థానం లేదు : ప్రజల్లోకి వెళ్లకుండా, పార్టీ కోసం పనిచేయకుండా మాటలు చెప్పి కాలక్షేపం చేసే నాయకులకు తన దగ్గర స్థానం లేదని చంద్రబాబు హెచ్చరించారు. ప్రజల కోసం పనిచేసేవారే తనకు దగ్గరవుతారని తేల్చిచెప్పారు. "ఏ పనిచేసినా ప్రజామోదం ఉందా? లేదా? అనేది తెలుసుకోవాలి. ప్రభుత్వ కార్యక్రమాలు, నేతల పనితీరుపై ఫీడ్‌బ్యాక్ తీసుకుంటున్నాను. సూపర్ సిక్స్ పథకాలు విజయవంతమయ్యాయి. అక్టోబరు 4న ఆటోడ్రైవర్ల సేవలో కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నాం. ప్రాజెక్టులు యుద్ధప్రాతిపదికన పూర్తి చేస్తున్నాం. సముద్రంలోకి పోతున్న నీటిని వాడుకుంటే కరవు మాటే ఉండదు" అని చంద్రబాబు తెలిపారు.యూనిట్‌కు 13 పైసలు తగ్గింపు : ఇన్నాళ్లూ యూనిట్‌కు 40 పైసల చొప్పున వసూలు చేస్తున్న ఇంధన సర్దుబాటు ఛార్జీలను తగ్గించే ప్రయత్నం కూటమి ప్రభుత్వం చేస్తోందని విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ పేర్కొన్నారు. నవంబరు నెల నుంచి యూనిట్‌కు 13 పైసలు తగ్గిస్తున్నామని, రాబోయే రోజుల్లో ఛార్జీల భారం ఇంకా తగ్గుతుందని వివరించారు. విద్యుత్ ఛార్జీలు పెంచకుండా వీలైతే తగ్గిస్తామని ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని కూటమి ప్రభుత్వం 15 నెలల్లో నిలబెట్టుకుందని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో ఛార్జీలు మరింతగా తగ్గించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. 2024-25 ఆర్థిక సంవత్సరానికి విద్యుత్ ఛార్జీల్లో రూ.923 కోట్లు ట్రూడౌన్ చేశామని చెప్పారు.

## పౌరులకు చేరేలా జీఎస్టీ 2.0 ప్రయోజనాలు

**మొదటిపేజీ తరువాయి** - **ఏటా రూ.20వేలు ఆదా!**

" ప్రభుత్వం సామాన్య ప్రజల పొదుపును పెంచడంపై దృష్టి సారించింది. అందుకే జీఎస్టీ 2.0తో ప్రజలపై పన్నుల భారం తగ్గించాం. 2014లో యూపీఏ అధికారంలో ఉన్నప్పుడు రూ.2 లక్షల కంటే ఎక్కువ ఆదాయం ఉంటే, పన్ను విధించేవారు. కానీ ఇప్పుడు రూ.12 లక్షల ఆదాయంపై కూడా పన్ను సున్నా. 2014కు ముందు ఒక సాధారణ కుటుంబం ఒక సంవత్సరంలో తన రోజువారీ అవసరాల కోసం వార్షికంగా రూ.1 లక్ష ఖర్చు చేస్తే, అందులో దాదాపు రూ.25వేలు పన్ను రూపంలో చెల్లించాల్సి వచ్చేది. కానీ మేము వచ్చిన తరువాత జీఎస్టీని ప్రవేశపెట్టాం. దీనితో వస్తు, సేవల ధరలు తగ్గాయి. తాజా జీఎస్టీ సంస్కరణలతో ఈ పన్నుల భారం మరింత తగ్గింది. ఇకపై ఏడాదికి రూ.1 లక్ష ఖర్చు చేస్తే పన్నుల భారం కేవలం రూ.5000- రూ.6000 మాత్రమే చెల్లించాల్సి ఉంటుంది. అంటే 2014తో పోలిస్తే ఇప్పుడు సామాన్య కుటుంబాలకు ఏడాదికి రూ.20 వేల వరకు ఆదా అవుతుంది. ఆదాయపు పన్ను, జీఎస్టీ పొదుపులను కలుపుకుంటే, ఏటా ప్రజలు రూ.2.5 లక్షల కోట్ల మేర ఆదా చేసుకోగలుగుతారు. అందుకే జీఎస్టీ 2.0 సంస్కరణల ప్రయోజనాలను సామాన్య ప్రజలకు చేరేలా చూడాలని పార్టీ కార్యకర్తలను కోరుతున్నాను."దేశ రాజధానిని మినీ ఇండియాగా ప్రధాని మోదీ అభివర్ణించారు. అందుకే ఇక్కడి ప్రజలు దేశంలోని వివిధ ప్రాంతాల్లో జరిగే ప్రతి పండుగలను జరుపుకోవాలని సూచించారు. భారత్‌లోని ప్రతి ఒక్కరూ స్వదేశీ ఉత్పత్తులనే వాడాలని ప్రధాని మోదీ విజ్ఞప్తి చేశారు. స్వదేశీ వస్తువులను ప్రోత్సహించడానికి ప్రతి దుకాణంపై 'ఇక్కడ స్వదేశీ వస్తువులు లభిస్తాయనే బోర్డు' ఉండేలా కార్మికులు చూసుకోవాలని పార్టీ కార్యకర్తలకు సూచించారు. విదేశీ వస్తువులపై మనం ఆధారపడడం ఎంత తక్కువగా ఉంటే, దేశానికి అంత మంచిది అని ఆయన అన్నారు.దిల్లీతో బీజేపీ సంబంధాలు ప్రజల మనోభావాలు, నమ్మకంపై ఆధారపడి ఉన్నాయని మోదీ అన్నారు. జన్?సంఘ్ రోజుల నుంచి తమ పార్టీ దిల్లీ నగరం కోసం పని చేస్తోందని ఆయన అన్నారు. "భారతీయ జనతా పార్టీ స్థాపించి ఇప్పటికి 45 సంవత్సరాలు పూర్తయ్యింది. అటల్? బిహారీ వాజ్?పేయి, అద్వాణి, నానాజీ దేశ్?ముఖ్?, రాజమాత విజయరాజే సింధియా, మురళీ మనోహర్ జోషి లాంటి అసంఖ్యాక వ్యక్తుల ఆశీస్సులు, కృషితోనే ఈ పార్టీ ముందుకు సాగింది. 1951 అక్టోబర్?లో నాటిన బీజేపీ పార్టీ అనే విత్తనం ఇప్పుడు మహా మర్రి చెట్టుగా మారింది. ఆ సమయంలో డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ నాయకత్వంలో జనసంఘ్ స్థాపించబడింది. అప్పుడు దిల్లీ జనసంఘ్?కు వైద్య గురుదత్ మొదటి? అధ్యక్షుడుగా పనిచేశారు. ఇప్పుడు మనం కొత్త కలలు, కొత్త తీర్మానాలు చేసుకోవాల్సిన సమయం. బీజేపీ కార్యకర్తలకు నా హృదయపూర్వక అభినందనలు. మన బీజేపీ ప్రభుత్వం ఉన్నది అధికారం కోసం కాదు. ప్రజా సేవ కోసం. మన పార్టీ కార్యాలయాలు ఈ భావనను సజీవంగా ఉంచుతాయి" అని ప్రధాని మోదీ అన్నారు.

## ఫిరాయింపు ఎమ్మెల్యేలపై స్పీకర్ విచారణ ప్రారంభం



**మొదటిపేజీ తరువాయి** - ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ తన న్యాయవాదులతో కలిసి హాజరయ్యారు. ఆయన వాదనలు విన్న తర్వాత, మిగిలిన ఎమ్మెల్యేలు కూడా ఒక్కొక్కరిగా స్పీకర్ ముందు హాజరుకానున్నారు. మధ్యాహ్నం చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య, పఠాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి, గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి తమ న్యాయవాదులతో కలిసి స్పీకర్‌కు వివరణ ఇవ్వనున్నారు. మరోవైపు, ఈ పిటిషన్లను దాఖలు చేసిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కల్వకుంట్ల సంజయ్, పల్లా రాజేశ్వర్‌రెడ్డి, చింత ప్రభాకర్ కూడా విచారణలో పాల్గొననున్నారు.ఈ విచారణ నేపథ్యంలో అసెంబ్లీ ప్రాంగణంలో కట్టుదిట్టమైన ఆంక్షలు విధించారు. అక్టోబర్ 6వ తేదీ వరకు ఈ నిబంధనలు అమల్లో ఉంటాయని అసెంబ్లీ కార్యదర్శి ఒక ప్రకటనలో తెలిపారు. విచారణకు హాజరయ్యే పిటిషనర్లు, ప్రతివాదులు, వారి తరఫు న్యాయవాదులు ఎవరూ కోర్టు హాల్‌లోకి మొబైల్ ఫోన్లు తీసుకురాకూడదని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. నిబంధనలు అతిక్రమించి విచారణను రికార్డు చేసినా లేదా ఫోటోలు తీసినా వారి ఫోన్లను జప్తు చేస్తామని హెచ్చరించారు. ఈ పరిణామంతో ఫిరాయింపు ఎమ్మెల్యేల రాజకీయ భవిష్యత్తుపై ఉత్కంఠ నెలకొంది.

## 42 శాతం రిజర్వేషన్ వల్ల ఎవరికీ నష్టం జరగదు



**మొదటిపేజీ తరువాయి** - 42 శాతం రిజర్వేషన్ వల్ల ఎవరికీ నష్టం వాటిల్లదని, స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్‌లకు అందరూ సహకరించాలని తెలంగాణ రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ విజ్ఞప్తి చేశారు. 50 శాతం రిజర్వేషన్ పరిమితి గురించి కొందరు అవగాహన లేకుండా మాట్లాడుతున్నారని, మార్పులు చేసుకోవడానికి రాజ్యాంగం అవకాశం కల్పించి ందని గుర్తుంచుకోవాలని ఆయన అన్నారు.బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను అమలు చేయ డానికి న్యాయపరంగా, చట్టపరంగా ప్రభుత్వం ముందుకు వెళుతుందని మంత్రి తెలిపారు. అసెంబ్లీలో బీసీ రిజర్వేషన్లకు ప్రతిపక్ష పార్టీలు మద్దతు ఇచ్చాయని ఆయన గుర్తు చేశారు.ఇప్పుడు మాట మార్చకుండా సహకరించాలని ఆయన కోరారు. అందరి మద్దతుతోనే స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్ల అమలుకు ప్రభుత్వం ముందుకు వెళుతుందని ఆయన స్పష్టం చేశారు. ఇదే విషయాన్ని న్యాయస్థానంలో కూడా ప్రస్తావిస్తామని ఆయన అన్నారు.

# జర్నలిస్టులకు అండగా ప్రజా ప్రభుత్వం

## మంత్రి సీతక్క



**హైదరాబాద్, తెలంగాణ సేన న్యూస్:** జర్నలిస్టులకు ప్రజా ప్రభుత్వం అండగా ఉంటుందని రాష్ట్ర పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు. సోమవారంనాడు నాంపల్లిలోని తెలంగాణ మీడియా అకాడమి ఆడిటోరియంలో జర్నలిస్టుల సంక్షేమ నిధి చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా హాజయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, మీడియా రంగంలో వృత్తిని కొనసాగిస్తూ అమరులైన జర్నలిస్టులకు జోహార్లు అర్పించారు. జర్నలిస్టులు సమాజంలోని సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తారన్నారు. అదే విధంగా ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా పని చేస్తూ ప్రజలను చైతన్యవంతులను చేస్తున్నారు అని అన్నారు. అందుకు నిదర్శనం తెలంగాణ ఉద్యమంలో ప్రజల అకాంక్షల మేరకు తమ ఉద్యోగాలు ఉంటాయే ఉండవో అనే సందర్భంగా తెలంగాణ లోని గ్రామీణ విలేకరి నుండి ఉన్నత జర్నలిస్టుల వరకు ప్రతి ఒక్కరు తెలంగాణ ఉద్యమంలో పాల్గొని మిగతా సమాజానికి ఆదర్శంగా నిలిచారని వారి సేవలను కొనియాడారు. తెలంగాణ మీడియా అకాడమి చనిపోయిన జర్నలిస్టు కుటుంబాలకు ఆర్థిక చేయూతను అందించడం వలన ఆయా కుటుంబాలకు ఎంతో మేలు జరుగుతుందని ఆమె అన్నారు. అదే విధంగా జర్నలిస్టులకు వృత్తి నైపుణ్యాన్ని పెంపొందించడానికి శిక్షణా కార్యక్రమాలు నిర్వహించడం వలన క్షేత్రస్థాయిలోని విలేకరులకు ఎంతో మేలు జరుగుతోందన్నారు. ప్రభుత్వం చేపట్టిన గృహా నిర్మాణ పథకంలో ఇండ్లు లేని జర్నలిస్టులకు ఇండ్లను కేటాయించాలని, మరణించిన కుటుంబాలకు హెల్త్ కార్డులు అందజేసేలా చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేస్తున్నట్లు రాష్ట్ర పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ శిశు సంక్షేమ శాఖల మంత్రి తెలియజేశారు. సమాచార పౌర సంబంధాల శాఖ స్పెషల్ కమీషనర్ సి. హెచ్. ప్రియాంక మాట్లాడుతూ, మీడియా అకాడమి భవనం బహుళ అంతస్తులలో కొనసాగుతున్నందున అందులో శిక్షణ కొరకు ఆడిటోరియం ఉండడంతో జర్నలిస్టులకు ఏ.ఐ., సోషల్ మీడియా, భాషపై పట్టు కోసం నిరంతరం జర్నలిస్టులకు శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నట్లు ఆమె వివరించారు. అదే జర్నలిస్టుల సౌకర్యార్థం కంప్యూటర్ ల్యాబ్, లైబ్రరీ ఏర్పాటు చేస్తున్నట్లు ఆమె తెలిపారు. సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి సూచన మేరకు క్షేత్రస్థాయిలో పని చేస్తున్న పౌర సంబంధాల అధికారులకు మీడియా అకాడమీ ఆధ్వర్యంలో శిక్షణను ఏర్పాటు చేస్తామన్నారు. తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ కే. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, 18 మంది మరణించిన వర్కింగ్ జర్నలిస్టుల ప్రతి కుటుంబానికి ఒక లక్ష రూపాయలు, అయిదు సంవత్సరాల వరకు పెన్షన్ మంజూరు చేసినట్లు ఆయన తెలిపారు. ప్రమాదాలు/ దీర్ఘకాలికంగా అనారోగ్యం బారిన పడిన ఆరుగురు వర్కింగ్ జర్నలిస్టులకు లక్ష రూపాయలు, ఒక జర్నలిస్టుకు యాభై వేలు, మొత్తం 24 లక్షల 50 వేల రూపాయల ఆర్థిక సహాయం చెక్కులను మంత్రి చేతుల మీదుగా లబ్దిదారులకు అందజేయడం జరిగింది. ఇప్పటికే కొన్ని జిల్లాలలో శిక్షణా తరగతులు నిర్వహించడం జరిగిందన్నారు. అంతేగాక ఏ.ఐ., సోషల్ మీడియా, ఉర్దూ, గిరిజన జర్నలిస్టులకు ప్రత్యేక వర్క్ షాప్ లు నిర్వహించి వృత్తిలోని నైపుణ్యాలను ఏలా పెంపొందించుకోవాలో జర్నలిస్టులకు వివరించి అవగాహన కలిగిస్తున్నట్లు ఆయన తెలిపారు. త్వరలోనే ములుగు జిల్లాలో శిక్షణా తరగతులు నిర్వహించనున్నట్లు చైర్మన్ మంత్రికి తెలియజేశారు. జర్నలిజం వృత్తిలో పని వత్తిడి కారణంగా అకాల మరణాలు, అనారోగ్యాల పాలు అవుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం సంక్షేమ నిధులపై వచ్చే వడ్డీని మాత్రమే జర్నలిస్టుల సంక్షేమానికి వినియోగిస్తున్నట్లు ఆయన వివరించారు. కార్యక్రమంలో మీడియా అకాడమి కార్యదర్శి నాగులపల్లి వెంకటేశ్వర రావు, జర్నలిస్టు నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# కోఠి, చాదర్‌ఘాట్ ప్రాంతాల్లో నిలిచిపోయిన వాహనాలు

## ప్రత్యామ్నాయ మార్గాల్లో వెళ్లాలని సూచన

## దిల్‌సుఖ్‌నగర్ నుంచి కోఠి-నాంపల్లి రహదారిలో నిలిచిన వాహనాలు

## వరదలతో చాదర్‌ఘాట్ నుంచి మలక్‌పేట వరకు రహదారిపై గుంతలు

## ప్రత్యామ్నాయ మార్గాల్లో వెళ్లాలని పోలీసుల సూచన



మూసీ నది శాంతించినా, దసరా పండగ దగ్గర పడుతున్నా హైదరాబాద్ వాసుల ట్రాఫిక్ కష్టాలు ఏమాత్రం మారక పోగా ఇంకా రెట్టింపు అవుతున్నాయి. మూసీ నది ఎప్పటిలాగే ప్రవాహం తగ్గినా, 2 రోజుల క్రితం సృష్టించిన బీభత్సం నుంచి నగరం ఇంకా కోలుకోలేదు. చాదర్?ఘాట్ దగ్గర పాత వంతెన, మూసారాంబాగ్ వద్ద వంతెన మొన్నటి వరద ఉధృతికి బాగా దెబ్బతిన్నాయి. ఇవాళ వంతెనను పరిశీలించిన అధికారులు మరమ్మతులు చేపట్టారు. ముందు జాగ్రత్తగా వంతెనపై వాహనాల రాకపోకలను అధికారులు నిలిపివేశారు. మరమ్మతు పనుల కారణంగా రద్దీ అధికంగా ఉండే చాదర్‌ఘాట్ వద్ద ఒకే వంతెనపై రాకపోకలు సాగడంతో భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. కోఠి నుంచి మలక్‌పేట వైపు వెళ్లేందుకు వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దీనికి తోడు కోఠి ఐఎంఏ దాటిన తర్వాత చాదర్?ఘాట్ కూడలిలో జీహెచ్ఎంసీ సిబ్బంది రోడ్డు మరమ్మతు పనులు చేస్తున్నారు. కోఠి, చాదర్‌ఘాట్ ప్రాంతాల్లో నిలిచిపోయిన వాహనాలు - ప్రత్యామ్నాయ మార్గాల్లో వెళ్లాలని సూచన చాదర్‌ఘాట్ మీదుగా మలక్‌పేటకు ప్రత్యామ్నాయ మార్గాల్లో వెళ్లాలని పోలీసులు సూచనలు చేశారు. అయినా ఇది కీలకమైన రహదారి కావడంతో ట్రాఫిక్ గంటగంటకు పెరిగిపోతోంది. దీంతో వాహనాలు అబిడ్స్ నుంచి మలక్ పేట వరకుట ట్రాఫిక్ స్థంభించింది. కోఠి-దిల్‌సుఖ్‌నగర్ మార్గంలో ఎక్కడికక్కడ వాహనాలు నిలిచిపోయాయి. ఎంజీబీఎస్ ఖాళీకబర్ నుంచి చాదర్ ఘాట్ వరకు, దిల్‌సుఖ్ నగర్ నుంచి చాదర్ ఘాట్ వరకు వాహనాలు రాకపోకలకు అంతరాయం జరగడంతో వాహనాలు ఒక్కొక్కటి మెల్లిగా కదులుతున్నాయి. దిల్‌సుఖ్‌నగర్, కోఠి, నాంపల్లి వైపు వెళ్లేవారు, అలాగే బషీర్‌బాగ్, నాంపల్లి నుంచి దిల్‌సుఖ్‌నగర్ వెళ్లేవారు ప్రత్యామ్నాయ మార్గాల్లో వెళ్లాలని పోలీసులు తెలిపారు. ఈ రహదారులపై భారీ వర్షాల కారణంగా గుంతలు ఏర్పడ్డాయి. ఆ ప్రభావం కూడా ట్రాఫిక్ పై పడింది. గుంతల మధ్య వాహనాలు నడపడం కత్తిమీద సాములా మారింది. దీంతో వాహనాలు నెమ్మదిగా కదులుతున్నాయి. చాదర్ ఘాట్ పాత వంతెన, మూసారాంబాగ్ వంతెనపై మరమ్మతులు పూర్తై, దానిపై వాహనాలపై అనుమతి వచ్చేంత వరకు నగరవాసులకు ఈ కష్టాలు తప్పేలా లేవు. వీలైనంత వేగంగా మరమ్మతు పనులు పూర్తి చేయాలని హైదరాబాదీలు అధికారులను కోరుతున్నారు. జీహెచ్?ఎంసీ సిబ్బంది కూడా యుద్ధ ప్రాతిపదికన పనులు చేస్తోంది. ఓవైపు మరమ్మతు పనులతో రోడ్లపై ట్రాఫిక్ నిలిచిపోగా, మరోవైపు బతుకమ్మ వేడుకల కోసం కొన్నిచోట్ల వాహనాలను మళ్లించడం కూడా ట్రాఫిక్ ఆలస్యానికి కారణమయ్యాయి. జీహెచ్?ఎంసీ, ట్రాఫిక్ పోలీసులు, హైడ్రా సమన్వయంతో పనులు చేపట్టినా నగరవాసిని ట్రాఫిక్ గండం నుంచి తప్పించలేకపోయాయి.

# అంగరంగ వైభవంగా సింగపూర్‌లో బతుకమ్మ సంబరాలు - 3000 మందితో వేడుకలు



## తెలంగాణ కల్చరల్ సొసైటీ సింగపూర్ ఆధ్వర్యంలో ఘనంగా బతుకమ్మ వేడుకలు

## - సందడి చేస్తూ ఎంజాయ్ చేసిన పిల్లలు, పెద్దలు

## - దశాబ్దానికి పైగా సింగపూర్‌లో బతుకమ్మ పండుగకు విశేష ఆదరణ

తెలంగాణ కల్చరల్ సొసైటీ సింగపూర్ (టీసీఎస్ఎస్) ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలు స్థానిక సంబవాంగ్ పార్క్‌లో సెప్టెంబర్ 27, శనివారం రోజున అత్యంత కోలాహలంగా జరిగాయి. ప్రత్యేక బతుకమ్మ సాంప్రదాయ పాటలతో చిన్న పెద్ద తేడా లేకుండా అందరు ఆటపాటలతో ఎంతో హుషారుగా ఈ వేడుకలు నిర్వహించారు.

అంగరంగ వైభవంగా సింగపూర్‌లో బతుకమ్మ సంబరాలు

%సుమారు 3000 మందితో బతుకమ్మ : భారత్ నుంచి వచ్చిన స్థానికుల తల్లిదండ్రులు బంధువులు ఈ వేడుకలలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందని కమిటీ సభ్యులు అన్నారు. ఈ సంబరాల్లో సింగపూర్ స్థానికులతో పాటు అతిథులు, ఎన్నారైలు సుమారు 3000 వరకు పాల్గొని బతుకమ్మ ఆడారు. దీనిలో పాల్గొన్న అంతర్జాతీయ శ్రీ కృష్ణ మందిరం (ఐఎస్?కేఎం) సింగపూర్, వై.ఎస్.వి.ఎస్.ఆర్.కృష్ణ (పాస్పోర్ట్ అటాచ్, ఇండియన్ హై కమిషన్, సింగపూర్)లకు టీసీఎస్ఎస్ సొసైటీ అధ్యక్షులు గడప రమేశ్‌బాబు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

దాతలకు వ్యక్తిగత సన్మానం : సింగపూర్?లో నివసిస్తున్న తెలుగు వారందరికీ స్థానికులకు బతుకమ్మ పండుగ ప్రాముఖ్యతను గుర్తుచేసుకున్నారు. దశాబ్దానికి పైగా సింగపూర్‌లో ఈ పండుగకు విశేష ఆదరణ కలుగజేయడం ద్వారా బతుకమ్మ వైభవాన్ని చాటిచెప్పడం టీసీఎస్?ఎస్ చరిత్రలో నిలిచిపోయిందని సొసైటీ సభ్యులు పేర్కొన్నారు. టీసీఎస్ఎస్‌తో ప్రేరణ పొంది ఇతర సంస్థలు కూడా బతుకమ్మ నిర్వహించుకోవడం సంతోషంగా ఉందని అన్నారు. సంబరాలు విజయవంతంగా జరుగటానికి సహకారం అందించిన దాతలకు పేరు పేరున టీసీఎస్ఎస్ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేస్తూ శాలువాలతో సన్మానించారు.

ప్రత్యేక బహుమతులు : గత సంవత్సరాలతో పోలిస్తే ఈ ఏడాది ఆడపడుచులు బతుకమ్మలని పోటా పోటీగా చాలా అందంగా అలంకరించి వివిధ రూపాలలో 100 పైగా బతుకమ్మలని పేర్చి తీసుకొచ్చారు. బతుకమ్మని పేర్చి తెచ్చిన ప్రతి ఆడపడుచుని రెడ్ కార్పెట్‌పై స్వాగతించి తనిష్క్ జ్యూవెల్లర్స్ వారి బహుమతిని అందించారు. ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన దాదాపు 11 బతుకమ్మలకు ప్రత్యేక సాంప్రదాయ ఉత్తమ వస్త్రధారణలో ముస్తాబైన ముగ్గురు ఆడపడుచులకు ప్రత్యేక బహుమతులు అందించారు.

సింగపూర్ బతుకమ్మ ప్రోమో పాట : ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సారి విడుదల చేసిన సింగపూర్ బతుకమ్మ ప్రోమో పాట "సింగపూర్ చెక్కిలిపై సిరివెన్నెల కురిసేరా పూలకే పూజ చేసే పండుగే మళ్లొచ్చేరా"ను యూట్యూబ్?లో విడుదల చేశారు. వేడుకల్లో టీసీఎస్ఎస్ ప్రత్యేకంగా తయారు చేయించిన ఫోటోబూత్ కృత్రిమ బతుకమ్మ ఆకర్షణగా నిలిచింది. ఈ వేడుకలను సింగపూర్ వేడుకలను సొసైటీ ఫేస్?బుక్, యూట్యూబ్‌లో ప్రత్యక్ష ప్రసారం చేశారు. కమిటీ ఆధ్వర్యంలో విందు : బతుకమ్మ పండుగలో పాల్గొన్న అందరికీ కమిటీ ఏర్పాటు చేసిన విందు భోజనంలో పెద్ద ఎత్తున సంతోషంగా పాల్గొని అందరూ భోజనం చేశారు. ఈ కార్యక్రమాన్ని విజయ వంతం చేసినందుకు ప్రతి ఒక్కరికి సొసైటీ అధ్యక్షులు గడప రమేశ్‌బాబు, ప్రధాన కార్యదర్శి రాము బొందుగుల కోశాధికారి నంగునూరి వెంకట రమణ, సొసైటీ ఉపాధ్యక్షులు, ప్రాంతీయ కార్యదర్శులు, కార్యవర్గ సభ్యులు బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపారు. గత ఏడాది కంటే ఈసారి ఎంతో ఘనంగా వేడుకలు నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు.

# హస్నాబాద్ గ్రామంలో ఘనంగా వెన్నముద్దల బతుకమ్మ



**కొడంగల్, తెలంగాణ సేన న్యూస్:** వికారాబాద్ జిల్లా, కొడంగల్ మండలం, హస్నాబాద్ గ్రామంలో ఈరోజు బతుకమ్మ పండుగ 8వ రోజు సందర్భంగా వెన్నముద్దల బతుకమ్మను గ్రామ మహిళలు అత్యంత ఆనందంగా జరుపుకున్నారు. రంగురంగుల పూలతో అలంకరించిన బతుకమ్మ చుట్టూ మహిళలు సాంప్రదాయ వస్త్రధారణలో కలసి పాటలు పాడుతూ, నృత్యాలు చేస్తూ సంబరాలు జరిపారు. చిన్నారులు కూడా ఉత్సాహంగా పాల్గొని పండుగ వాతావరణాన్ని మరింత ఆనందభరితం చేశారు. గ్రామ పెద్దలు మాట్లాడుతూ బతుకమ్మ పండుగ తెలుగు తల్లికి ప్రతీక అని, ఆచార సంప్రదాయాలను గుర్తుచేసే ఉత్సవమని తెలిపారు. గ్రామం మొత్తం ఉత్సాహంగా పాల్గొనడం పండుగ వైభవాన్ని మరింత పెంచింది.

# ఘనంగా ఆర్ ఎస్ ఎస్ శతవసంత ఉత్సవాలు



**తెలంగాణ సేన న్యూస్ :** సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణ కేంద్రంలోని ఒక ప్రైవేట్ ఫంక్షన్ విజయదశమి ఉత్సవాలు వైభవంగా నిర్వహించారు దేశ సేవలో 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ ఈ సందర్భంగా ఆర్ ఎస్ ఎస్ ప్రముఖులు మాట్లాడుతూ దేశ సేవ చేయడంలో ఆర్ఎస్ఎస్ ముందుంటుందని, భారతావని ప్రజలు సంతోషంగా ఉండాలని ఉద్దేశంతో గత 100 సంవత్సరాల క్రితం ఏర్పడ్డ ఆర్ఎస్ఎస్ ఎన్నో క్లిష్ట పరిస్థితులను ఎదుర్కొని సమాజ సేవ చేయడంలో ముందుంటుందని, హిందూ ధర్మం కాపాడడంలో ఆర్ఎస్ఎస్ అగ్రభాగాన నిలుస్తుందని గ్రామీణ ప్రాంతాల్లోకి ఆర్ఎస్ఎస్ వెళ్లాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని , అక్టోబర్ 4 న గజ్వేల్ లో నిర్వహించే పద సంచాలన ర్యాలీలో పెద్ద ఎత్తున పాల్గొని ర్యాలీని విజయవంతం చేయాలని కోరారు

# తెలంగాణ బతుకమ్మ సంబురం

## 2 గిన్నిస్ వరల్డ్ బుక్ రికార్డులు కైవసం

## తెలంగాణ బతుకమ్మకు 2 గిన్నిస్ వరల్డ్ బుక్ రికార్డులు

## 63 అడుగుల భారీ బతుకమ్మగా గిన్నిస్ రికార్డు నమోదు

## భారీ బతుకమ్మ చుట్టూ ఆడిపాడిన 1354 మంది మహిళలు



తెలంగాణ రాష్ట్రానికే ప్రత్యేకమైన బతుకమ్మ కీర్తి విశ్వవ్యాప్తమైంది. ప్రపంచంలో ప్రసిద్ధి గాంచిన గిన్నిస్ రికార్డ్‌ను సాధించింది. హైదరాబాద్?లోని సరూర్‌నగర్ మైదానంలో నిర్వహించిన బతుకమ్మ కార్యక్రమం 2 గిన్నిస్ వరల్డ్ రికార్డులు సాధించింది. అతి పెద్ద జానపద నృత్యంగా, అతిపెద్ద బతుకమ్మగా ఈ రికార్డు సృష్టించింది. గిన్నిస్ రికార్డు సాధనే లక్ష్యంగా సరూర్‌నగర్ స్టేడియంలో బతుకమ్మ కార్యక్రమం నిర్వహించారు. 63 అడుగుల ఎత్తయిన భారీ బతుకమ్మ ఏర్పాటు చేశారు. ఒకేసారి 1354 మంది మహిళలతో బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. భారీ బతుకమ్మ చుట్టూ మహిళలు లయబద్ధంగా ఆడారు. తీరొక్క పూలతో పూలతో పేర్చిన భారీ బతుకమ్మ చుట్టూ మహిళలందరు ఆడిపాడారు. మంత్రి సీతక్క బతుకమ్మపాట పాడి అలరించారు. ఈ కార్యక్రమంలో మిస్ వరల్డ్ ఓపల్ సూచాత, మంత్రులు సీతక్క, జూపల్లి కృష్ణారావు, హైదరాబాద్ మేయర్ గద్వాల విజయలక్ష్మి తదితరులు ఉత్సాహంగా పాల్గొన్నారు. అడబిడ్డలు అందరి జీవితాల్లో వెలుగులు నిండాలి : మంత్రి జూపల్లి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ బతుకమ్మ ఖ్యాతిని ప్రపంచానికి చాటామని అన్నారు. బతుకమ్మ అంటే విమలక్క, విమలక్క అంటే బతుకమ్మ అని కొనియాడారు. గిన్నీస్ బుక్ రికార్డ్ కోసం కృషి చేసిన ప్రతి ఒక్కరికి ఆయన అభినందనలు తెలిపారు. అడబిడ్డలు అందరి జీవితాల్లో వెలుగులు నిండాలని కోరారు.

**తెలంగాణ బతుకమ్మ సంబురం – 2 గిన్నిస్ వరల్డ్ బుక్ రికార్డులు కైవసం**

"బతుకమ్మ ఖ్యాతిని ప్రపంచానికి చాటాం. బతుకమ్మ అంటే విమలక్క. విమలక్క అంటే బతుకమ్మ. గిన్నీస్ బుక్ రికార్డ్ కోసం కృషి చేసిన ప్రతి ఒక్కరికి అభినందనలు. అడబిడ్డలు అందరి జీవితాల్లో వెలుగులు నిండాలి."– జూపల్లి కృష్ణారావు,

మంత్రి రెండు నెలల కృషితో కార్యక్రమం విజయవంతం : మంత్రి సీతక్క మాట్లాడుతూ గల్లి నుంచి గ్లోబల్ వరకు ఏదైనా సాధిస్తామని మహిళలు చాటారని అన్నారు. మహిళలు ఏ రంగంలోనైనా ముందడుగు వేస్తారని, రెండు నెలల కృషితో కార్యక్రమం విజయవంతమని వెల్లడించారు."గల్లి నుంచి గ్లోబల్ వరకు ఏదైనా సాధిస్తామని మహిళలు చాటారు. మహిళలు ఏ రంగంలోనైనా ముందడుగు వేస్తారు. రెండు నెలల కృషితో కార్యక్రమం విజయవంతం."– సీతక్క, మంత్రి

స్వశక్తితో మహిళలు పైకి రావాలి : ఈ వేడుకలో మిస్ వరల్డ్ ఓపల్ సూచాత కూడా పాల్గొన్నారు. మహిళలతో కలిసి బతుకమ్మ ఆడిపాడిన మిస్ వరల్డ్ తెలంగాణ కల్చర్, సెలబ్రేషన్ భిన్నంగా ఉంటుందని తెలిపారు. స్వశక్తితో మహిళలు పైకి రావాలని కోరారు. మహిళగా ఈ కార్యక్రమంలో పాల్గొన్నందుకు సంతోషంగా ఉందని వెల్లడించారు. "నారీ శక్తిని గుర్తించాలి. స్వశక్తితో మహిళలు పైకి రావాలి. మహిళగా ఈ కార్యక్రమంలో పాల్గొన్నందుకు సంతోషంగా ఉంది. తెలంగాణ కల్చర్, సెలబ్రేషన్ భిన్నంగా ఉంటుంది."– ఓపల్ సూచాత, మిస్ వరల్డ్

'బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో' అంటూ ఆడిపాడుతున్న మహిళలు : తెలంగాణ రాష్ట్ర సంస్కృతికి అద్దంపట్టే బతుకమ్మ వేడుకలు రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా జరుగుతున్నాయి. చివరి రోజు సద్దుల బతుకమ్మ సందర్భంగా మహిళలంతా ఒక్కచోట చేరి ఆడిపాడుతూ సంబరాలు చేసుకుంటున్నారు. తీరొక్క పూలతో భక్తిశ్రద్ధలతో బతుకమ్మను పేర్చారు. బతుకమ్మ వేడుకలతో హైదరాబాద్‌లోని ట్యాంక్‌బండ్, సరూర్‌నగర్ పరిసరాలు వెలుగులీనుతున్నాయి. వందలాది మంది మహిళలు 'బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో' అంటూ ఆడిపాడుతున్నారు. హనుమకొండ, ఖమ్మం, నిజామాబాద్, వరంగల్, కరీంనగర్, తదితర ప్రాంతాల్లో మహిళలంతా సంప్రదాయ దుస్తుల్లో బతుకమ్మ ఆడుతున్నారు.

# తెలంగాణలో మరో నాలుగు రోజులు వానలు.. హెచ్చరించిన ఐఎండీ..!



**తెలంగాణసేన:** రాష్ట్రాన్ని ఇప్పట్లో వర్షాలు వదిలేలా లేవు. ఇప్పటికే పలు ప్రాంతాల్లో భారీ వర్షాలు కురిశాయి. దాంతో వాగలు వంకలు ఉప్పొంగుతున్నాయి. వరుసగా కురుస్తున్న వర్షాల తో జనజీవనం స్తంభిస్తున్నది. ఈ క్రమంలో వాతావరణశాఖ కీలక హెచ్చరికలు చేసింది. తెలంగాణలో మరో నాలుగు రోజులు వర్షాలు కురిసే అవకాశాలున్నాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ఈ మేరకు ఆయా జిల్లాలకు వాతావరణశాఖ ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది.

తెలంగాణ సేన
TELANGANA SENA TELUGU DAILY
మంగళవారం 30 -09 - 2025

# ఆర్టీసీ నూతన ఎండీకి సమస్యల స్వాగతం!

**రెండేండ్లుగా పెండింగ్‌లో అపాయింటెడ్ డే బిల్లు**

**ప్రతినెలా మహాలక్ష్మి పథకం బిల్లుల పెండింగ్**

**నేటికీ పెండింగ్‌లోనే 3,038 నియామకాలు**

తెలంగాణ రాష్ట్ర ఆర్టీసీకి నూతన మేనేజింగ్ డైరెక్టర్‌గా బాధ్యతలు తీసుకోనున్న ఐపీఎస్ అధికారి వై నాగిరెడ్డికి సమస్యలే స్వాగతం పలుకుతున్నాయి. ఆర్టీసీకి ఎండీగా నాలుగేండ్లపాటు సేవలందించిన సజ్జనర్.. హైదరాబాద్ సీపీగా బదిలీపై వెళ్లారు. ఆయన స్థానంలో అగ్నిమాపక శాఖ డీజీగా ఉన్న నాగిరెడ్డిని ఆర్టీసీ ఎండీగా ప్రభుత్వం తాజాగా నియమించింది. తెలంగాణ రాష్ట్ర ఆర్టీసీకి నూతన మేనేజింగ్ డైరెక్టర్‌గా బాధ్యతలు తీసుకోనున్న ఐపీఎస్ అధికారి వై నాగిరెడ్డికి సమస్యలే స్వాగతం పలుకుతున్నాయి. ఆర్టీసీకి ఎండీగా నాలుగేండ్లపాటు సేవలందించిన సజ్జనర్.. హైదరాబాద్ సీపీగా బదిలీపై వెళ్లారు. ఆయన స్థానంలో అగ్నిమాపక శాఖ డీజీగా ఉన్న నాగిరెడ్డిని ఆర్టీసీ ఎండీగా ప్రభుత్వం తాజాగా నియమించింది. కొన్నేండ్లుగా సమస్యల సుడిగుండంలో కొట్టుమిట్టాడుతున్న ఆర్టీసీని నాగిరెడ్డి ఏ మాత్రం బయట పడేయగలరోనని ఆర్టీసీ ఉద్యోగులు, కార్మికులు ఎదురుచూస్తున్నారు. వారు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యల్లో 'అపాయింటెడ్ డే' ఒకటి. రాష్ట్రాభివృద్ధిలో కీలకంగా నిలిచిన ఆర్టీసీ ఉద్యోగులు, కార్మికులను.. ప్రభుత్వ ఉద్యోగులుగా చేయాలనే లక్ష్యంతో నాడు కేసీఆర్ ప్రభుత్వం 2023 ఆగస్టులో అసెంబ్లీలో బిల్లుకు గెజిట్ నోటిఫికేషన్ ఇచ్చారు.




ఆ తర్వాత 2023 అక్టోబర్‌లో ఎన్నికల కోడ్ రావడంతో.. నాటి నుంచినేటివరకూ వారి ఆశలు అడియాశలుగానేమిగిలా యి. ఎన్నికల ప్రచారంలో ఆర్టీసీ ఉద్యోగులనుపర్మినెంట్ చేస్తామ నిచెప్పిఓట్లువేయించుకున్న కాంగ్రెస్.. అధికారంలోకి వచ్చాక ఆ విషయాన్నే పట్టించుకోవడం లేదు.దీంతోఇదేసమస్యను ప్రధానం చేసుకొని గత మే నెల 7న ఆర్టీసీ కార్మికులుసమ్మెకుసైతం పిలుపు నిచ్చారు. కానీ, ప్రభుత్వం కార్మిక సంఘాలనువిభజించిచర్చిం చడం తోఆసమ్మెనువాయిదా వేసుకోవాల్సి వచ్చింది. ఎన్నికల నాటి నుంచీ టీజీఎస్ ఆర్టీసీలో ఉన్న ఖాళీలను పూర్తి చేస్తామని కాంగ్రెస్ నేతలు అడ్డగోలుగా హామీలు ఇచ్చారు. 3,038 పోస్టులు ఖాళీగా ఉన్నాయని గుర్తించారు. వాటిని త్వరలోనే భర్తీ చేస్తామని చెప్పి.. ఇప్పటికి 21 నెలలుగా తాత్సారం చేస్తూనే ఉన్నారు. వేతనాల కోసం ప్రతినెలా ఆర్టీసీ ఉన్నతాధికారులు ప్రభుత్వాన్ని వేడుకునే దీనస్థితికి చేరింది. వేతనాలతోపాటు రుణాల వడ్డీలు, పీఎఫ్‌లకు నానా తంటాలు పడుతున్నారు.అప్పులపై వడ్డీలు, ఇతర బకాయిలకు వందల కోట్లను ఆర్టీసీ చెల్లిస్తున్నది. ఇక ఆర్టీసీకి ప్రతినెలా ఇవ్వాల్సిన మహాలక్ష్మి బాకీ సైతం వందల కోట్లలోనే ఉంటుందని కార్మికులు చెప్తున్నారు. తాము అధికారంలోకి వస్తే అన్ని ట్రేడ్ యూనియన్లపై నిషేధం ఎత్తివేస్తామని, గుర్తింపు సంఘం ఎన్నికలు నిర్వహిస్తామని ఇచ్చిన హామీని కాంగ్రెస్ నిలుపుకోలేదు. కొత్త నియామకాలు లేక, రిటైర్మెంట్స్ ఎక్కువగా ఉండటంతో ఉన్న సిబ్బందిపై పనిభారం దారుణంగా పెరిగిందని కార్మికులు వాపోతున్నారు. రోజుకు 16 గంటల డ్యూటీ చేస్తున్నామని, విశ్రాంతి లేక ప్రమాదాల గురవుతున్నామంటున్నారు. ఆర్టీసీలో దారుణమైన శ్రమ దోపిడీకి గురవుతున్నామని చెబుతున్నారు

# బీసీలు రాజ్యాధికారం కోసం పోరాడాలి



బీసీలు రాజ్యాధికార సాధన పోరాటానికి నడుం బిగించాలని శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాశ్ పిలుపునిచ్చారు. విశ్రాంత ఐఏఎస్, బీసీ ఇంటెలెక్చువల్ ఫోరం చైర్మన్ చిరంజీవులు రచించిన 'హిస్సా ఇజ్జత్ పుస్తకావిష్కరణకార్యక్రమం హైదరాబాద్‌లోని తెలంగాణ రాష్ట్ర ఐఏఎస్ ఆఫీసర్స్ ఇన్‌స్టిట్యూట్‌లో ఆదివారం జరిగింది. శాసనమండలిడిప్యూటీ చైర్మన్‌బండా ప్రకాశ్‌విశ్రాంత ఐఏఎస్ చిరంజీవులు రచించిన 'హిస్సా ఇజ్జత్ హుకుమత్'పుస్తకావిష్కరణబీసీలు రాజ్యాధికారసాధనపోరాటానికి నడు ంబిగించాలనిశాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాశ్ పిలుపునిచ్చారు. విశ్రాంతఐఏఎస్, బీసీ ఇంటెలెక్చువల్ ఫోరం చైర్మన్ చిరంజీవులు రచించిన 'హిస్సాఇజ్జత్‌హుకుమత్'పు స్తకా విష్కరణ కార్యక్రమం హైదరాబాద్‌లోని తెలంగాణ రాష్ట్ర ఐఏఎస్ ఆఫీసర్స్ ఇన్‌స్టిట్యూట్‌లో ఆదివారం జరిగింది. ఈ కార్యక్రమంలో బండ ప్రకాశ్ పాల్గొని మాట్లాడుతూ రాజకీయ, ఆర్థికరంగాల్లో బీసీలు అణిచివేతకు గురైన తీరును పుస్తకంలో గణాంకాలతో పొందుపరిచారని తెలిపారు. శాసనమండలి ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూదనచారి మాట్లాడుతూ బీసీలు చైతన్యం తెచ్చుకొని అధికారం, హకుల కోసం పోరాటం చేయాలని పిలుపునిచ్చారు.ఎంపీ ఈటల రాజేందర్ మాట్లాడుతూ ప్రస్తుత రాజకీయాల్లో కులంతో పాటు డబ్బు ప్రధాన పాత్ర పోషిస్తున్నదని, బీసీలు ఆర్థికంగా ఎదిగేందుకు కృషి చేయాలని సూచించారు. సుదీర్ఘం అధ్యయనంతో పుస్తకాన్ని రచించానని చిరంజీవులు తెలిపారు. కార్యక్రమంలో మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్, మాజీ ఎంపీలు హనుమంతరావు, బూర నర్సయ్యగౌడ్, జాతీయ బీసీ కమిషన్ మాజీ చైర్మన్ జస్టిస్ ఈశ్వరయ్య, రాష్ట్ర బీసీ కమిషన్ మాజీ చైర్మన్ వకుళాభరణం కృష్ణమోహన్‌రావు, రిటైర్డ్ ఐపీఎస్ అధికారి పూర్ణచంద్రరావు, బీసీ పొలిటికల్ ఫ్రంట్ చైర్మన్ బాలగోని బాలరాజ్‌గౌడ్, తెలంగాణ సాహిత్య అకాడమీ మాజీ అధ్యక్షుడు జూలూరు గౌరీశంకర్, ప్రముఖ రచయిత సంగిశెట్టి శ్రీనివాస్, బీసీ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు

# 'స్థానిక' ఎన్నికలకు 350 కోట్లు!

రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియ ఊపందుకున్నది. ఆదివారంకూడాపంచాయతీరాజ్‌గ్రామీణాభివృద్ధిశాఖ (పీఆర్ఆర్డీ) యంత్రాంగం ఎన్నికల పనుల్లో నిమగ్నమైంది. ఎన్నికల నిర్వహణకు రూ.350కోట్లు ఖర్చు అవుతాయని, ఆ మొత్తాన్ని ఇవ్వాలని పీఆర్ఆర్డీశాఖ ఆర్థికశాఖకు ప్రతిపాదనలు పంపింది. నిధులు విడుదల చేసిన ఫైనాన్స్‌శాఖరిజర్వేషన్ల గెజిట్ కాపీలను ఎన్నికల కమిషనర్‌కు అందజేసిన అధికారులారాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలప్రక్రియఊపందుకున్నది. ఆదివారం కూడా పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధిశాఖ(పీఆర్ఆర్డీ)యంత్రాంగం ఎన్నికల పనుల్లో నిమగ్నమైంది.ఎన్నికలనిర్వహణకురూ.350కోట్లుఖర్చు అవుతాయని, ఆ మొత్తాన్ని ఇవ్వాలని పీఆర్ఆర్డీశాఖ ఆర్థికశాఖకు ప్రతిపాదనలు పంపింది. ఈ మేరకు రూ.350కోట్లను ఫైనాన్స్‌శాఖ విడుదల చేసినట్టు తెలిసింది. ఎన్నికల విధుల్లో పాల్గొనే సిబ్బందికి ఇటీవల రెండ్రోజులపాటు శిక్షణ ఇచ్చారు. ఇందుకోసం ఆ నిధులనే ఖర్చు చేసినట్టు సమాచారం. మరోవైపు జిల్లా పరిషత్, జడ్పీటీసీ, ఎంపీపీ, ఎంపీటీసీ, సర్పంచ్, వార్డు సభ్యుల రిజర్వేషన్లకు సంబంధించిన గెజిట్ కాపీలను రాష్ట్ర ఎన్నికల కమిషనర్‌కు అందజేసినట్టు తెలిసింది. రిజర్వేషన్లను పరిశీలించి సోమవారం ఎన్నికల నోటిఫికేషన్ జారీ చేసే అవకాశం ఉన్నట్టు సమాచారం. అందులో భాగంగానే సోమవారం ఉదయం 11 గంటలకు కమిషనర్ మీడియా సమావేశం నిర్వహిస్తారని, కీలక అప్‌డేట్ ఉంటుందనే వార్త సోషల్ మీడియాలోవైరల్‌గామారిం ది.1, 31,883బ్యాలెట్‌బాక్సులు సిద్ధం స్థానిక ఎన్నికలను మూడు దశల్లో నిర్వహించాలని రాష్ట్ర ఎన్నికల కమిషన్ నిర్ణయించింది. తొలుత ఎంపీటీసీ,ఆతర్వాతజడ్పీటీసీ, చివరకు సర్పంచ్‌ఎన్నికలనునిర్వహి ంచను న్నారు.ఇందుకుఅవసరమైన ఏర్పా ట్లను ఎస్ఈసీ ఇప్పటికే పూర్తిచేసింది. రాష్ట్రంలో 74,903 బ్యాలెట్ బాక్సులు ఉండగా, గుజరాత్ నుంచి 37,530, మహారాష్ట్రనుంచి19,450 తెప్పిం చారు. అయితే బీసీ రిజర్వేషన్‌పై హైకోర్టులోకేసు ఉండగా, నోటిఫికేషన్ తర్వాతా మరికొందరు కోర్టుకు వెళ్లే పరిస్థితి ఉన్నందున ఎన్నికలు జరుగుతాయా అనే ఉత్కంఠ నెలకొన్నది.జూబ్లీహిల్స్ ఉపఎన్నికకు కేంద్ర పరిశీలకులు రాష్ట్రంలో జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గంలో జరగనున్న ఉపఎన్నిక పర్యవేక్షణ కోసం కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీఐ) ఆదివారం కేంద్ర పరిశీలకులను నియమించింది. బీహార్ అసెంబ్లీ ఎన్నికలు, ఎనిమిది రాష్ట్రాల్లో ఉపఎన్నికల కోసం మొత్తం 470 మంది సీనియర్ అధికారులను నియమించినట్టు కమిషన్ ప్రకటించింది. ఈ పరిశీలకుల్లో 320 మంది ఐఏఎస్, 60 మంది ఐపీఎస్, 90 మంది ఐఆర్ఎస్, ఐఆర్ఏఎస్, ఐసీఏఎస్ తదితర సేవలకు చెందినవారని కమిషన్ వివరించింది. వీరు ఎన్నికల ప్రక్రియలో న్యాయం, పారదర్శకత, విశ్వసనీయతను నిర్ధారించడమే లక్ష్యంగా పర్యవేక్షిస్తారని పేర్కొన్నది




# బీజేపీ, కాంగ్రెస్.. జాయింట్ వెంచర్ సర్కార్

## 2 ఏండ్లుగా ప్రజల్ని సతాయిస్తున్నయ్

కేటీఆర్ రాష్ట్రంలో ఉన్నది కాంగ్రెస్ ప్రభుత్వం కాదని, కాంగ్రెస్-బీజేపీ కలిపి నడుపుతున్న జాయింట్ వెంచర్ సర్కార్ అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే తారకరామారావు విమర్శించారు. 11-12 ఏండ్లుగా ఈ రెండు పార్టీలు రాష్ట్రాన్ని సతాయిస్తూ, తీవ్ర నష్టం చేస్తున్నాయని మండిపడ్డారు. కేసీఆర్‌ను నేరుగా ఎదుర్కోలేక అప్రతిష్ఠపాలు చేసేందుకు కుట్రపూరితంగా చేతులు కలిపాయని ధ్వజమెత్తారు. ఆల్మట్టి డ్యామ్ ఎత్తు పెంచి పాలమూరును ఎడారిగా మార్చే కర్ణాటక కాంగ్రెస్ కుట్రలను అడ్డుకోకుండా నల్లమల్ల పులిబిడ్డనని చెప్పుకొనే సీఎం రేవంత్‌రెడ్డి, పిల్లిలా ఇంట్లో కూర్చున్నడు. రేవంత్‌రెడ్డీ.. నీకు దమ్మూధైర్యముంటే.. నల్లమల పులిబిడ్డవే అయితే.. ఆల్మట్టి ఎత్తు పెంపును అడ్డుకొని తెలంగాణ ప్రయోజనాలను కాపాడు.-కేటీఆర్ రాష్ట్రంలో ఉన్నది కాంగ్రెస్ (%జశీఅస్త్రతీవం౦%) ప్రభుత్వం కాదని, కాంగ్రెస్-బీజేపీ కలిపి నడుపుతున్న జాయింట్ వెంచర్ సర్కార్ అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే తారకరామారావు (%ఖ=%) విమర్శించారు. 11-12 ఏడ్లుగా ఈ రెండు పార్టీలు రాష్ట్రాన్ని సతాయిస్తూ, తీవ్ర నష్టం చేస్తున్నాయని మండిపడ్డారు. కేసీఆర్‌ను నేరుగా ఎదుర్కోలేక అప్రతిష్ఠపాలు చేసేందుకు కుట్రపూరితంగా చేతులు కలిపాయని ధ్వజమెత్తారు. స్థానిక సంస్థల ఎన్నికల నుంచే ఆ రెండు పార్టీలను బొందపెట్టాలని పిలుపునిచ్చారు. 'రేవంత్‌రెడ్డీ.. నీకు దమ్మూ ధైర్యముంటే, నల్లమల పులిబిడ్డవే అయితే ఆల్మట్టి ఎత్తు పెంపును అడ్డుకొని తెలంగాణ ప్రయోజనాలను కాపాడు' అని సవాల్ విసిరారు. అడ్డగోలుగా హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చి వాటిని మరిచిన కాంగ్రెస్‌కు స్థానిక ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ నేతలు అడ్డగోలుగా డబ్బులు పంచుతారని, వారిచ్చే డబ్బులు తీసుకొని కారు గుర్తుకు ఓటేయాలని, కాంగ్రెస్ చేసిన మోసాన్ని మోసంతోనే జయించాలని సూచించారు. నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేటలో ఆదివారం నిర్వహించిన 'బీఆర్ఎస్



జనగర్జన' భారీ బహిరంగ సభలో కేటీఆర్ ప్రసంగించారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను, మోసపూరిత విధానాలను ఎండగట్టారు.ఆల్మట్టిని ఆపే దమ్ములేదా?ఆల్మట్టి డ్యామ్ ఎత్తు పెరిగితే కొడంగల్ లిఫ్ట్, పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతలు, శ్రీశైలం డ్యాం నిరుపయోగంగా మారతాయని కేఆర్ హెచ్చరించారు. రూ. 70 వేల కోట్లతో ఆల్మట్టి డ్యాం ఎత్తును మరో ఐదు మీటర్లు పెంచే కర్ణాటక కాంగ్రెస్ కుట్ర ఫలిస్తే తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌కు చుక నీరు కూడా రాదని ఆందోళన వ్యక్తంచేశారు. కర్ణాటకలోని కాంగ్రెస్ ప్రభుత్వం 519 మీటర్లు ఉన్న ఆల్మట్టి ఎత్తును 524 మీటర్లకు పెంచి కృష్ణా నుంచి తెలంగాణకు చుక్కనీరు రాకుండా అడ్డుకట్ట వేయాలని నిర్ణయించిందని గుర్తుచేశారు. అక్కడి ప్రభుత్వ నిర్ణయంతో పాలమూరు ఎడారిగా మారే ప్రమాదమున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. ముప్పు ముంచుకొస్తుంటే పులినని చెప్పుకొనే సీఎం రేవంత్ పిల్లిమాదిరిగా ఇంట్లో దాక్కున్నారని ఎద్దేవా చేశారు. అక్కడి ప్రభుత్వం ఈ ప్రాజెక్టు కోసం రూ.70 వేల కోట్లు కేటాయించినా మన సీఎం నిమ్మకు నీరెత్తినట్లు సీఎం కావాలంటే అచ్చంపేటలో గులాబీ జెండా ఎగరాలని ఆకాంక్షించారు.01గులాబీదండు అడ్డుకోవాలా?ఆల్మట్టి నిర్మాణాన్నే ఉమ్మడి రాష్ట్ర ప్రభుత్వా లు వ్యతిరేకించిన విషయాన్ని కేటీఆర్ గుర్తుచేశారు. రాజోలిబండ కోసం 2001లో కేసీఆర్ పాదయాత్ర చేసినప్పుడు సుంకేశుల తూములను బాంబులతో పేలుస్తామన్న రాయలసీమ ఎమ్మెల్యేకు, వెయ్యి బాంబులతో మొత్తం బరాజ్‌ను తునాతునకలు చేస్తామని కేసీఆర్ ధీటుగా బదులిచ్చారని గుర్తుచేశారు. 'కేసీఆర్ నడిగడ్డకు నీరందించేందుకు బ్లాక్ మెయిల్ చేస్తున్నారని, ఆయన ఒత్తిడికి దిగొచ్చి తూములను దించితే బాంబులతో బద్దలుకొడతామని ఓ రాయలసీమ ఎమ్మెల్యే బెదిరించారు. కానీ అచ్చమైన పులి, తెగువ కలిగిన కేసీఆర్.. నువ్వు ఆర్డీఎస్ తూములను ముట్టుకుంటే సుంకేశులను వెయ్యి బాంబులతో పేల్చివేస్తామని, తునాతునకలు చేస్తామని హెచ్చరించారు. మరి నల్లమల పులిబిడ్డ అని చెప్పుకొనే రేవంత్‌రెడ్డికి ఆ దమ్ము ధైర్యం లేదా? ఆల్మట్టితో పాలమూరు, నల్లగొండకు కృష్ణా నీరు బంద్ అయితే కర్ణాటకను ఆపే శక్తిలేదా?' అని నిలదీశారు. పక్కనున్న కాంగ్రెస్ ప్రభుత్వం కృష్ణానీళ్లను ఆపివేస్తుంటే పైనున్న రాహుల్‌గాంధీ, ఇక్కడున్న రేవంత్‌రెడ్డి ఎందుకు మాట్లాడటం లేదు? అని ప్రశ్నించారు. వారు మాట్లాడరని, తెలంగాణ ప్రయోజనాలను కాపాడేది, ఇక్కడి ప్రజల గురించి మాట్లాడేది కేసీఆర్ మాత్రమేనని స్పష్టం చేశారు. 'ఇప్పుడు అచ్చంపేట గడ్డపై రేవంత్‌రెడ్డిని అడుగుతున్న. ఆల్మట్టిని ఆపే దమ్ముందా? లేకుంటే కేసీఆర్ అండగా గులాబీ దండు కదిలి అడ్డుకోవాలా? అని ప్రశ్నించారు. రేవంత్‌రెడ్డికి చిత్తశుద్ధి ఉంటే కర్ణాటక కాంగ్రెస్ పెద్దలను రాహుల్‌గాంధీ వద్దకు పిలిపించి ఆల్మట్టి ఎత్తును ఒప్పుకోం అని తేల్చిచెప్పాలని డిమాండ్ చేశారు. ఆయన నల్లమల పులికాదని అచ్చంపేట నుంచి కొడంగల్‌కు పారిపోయి వచ్చిన నక్క అని, ఈ విషయాన్ని తాను చెప్పడంలేదని, ఆయన నియోజకవర్గ ప్రజలే చెప్తున్నారని అన్నారు. ఈసారి రేవంత్‌ను తరిమికొట్టడం పక్కా అని అంటున్నారని పేర్కొన్నారు. కేసీఆర్ లేకుంటే పాలమూరు ప్రాజెక్ట్, కేఎల్ఐ లిఫ్ట్ ఎక్కడిదని ప్రశ్నించారు. రాష్ట్రాన్ని అభివృద్ధి చేసిందెవరో, నట్టేట ముంచుతున్నదెవరో ప్రజలు గుర్తుచేసుకోవాలని కోరారు

# శ్రీశైలం జలాశయానికి భారీగా వరద

## పది గేట్లు ఎత్తి సాగర్‌కు నీటి విడుదల



ఎగువ ప్రాంతాల నుంచి శ్రీశైల జలాశయానికి భారీగా వరద వస్తున్నది. క్రమంగా వరద ఉధృతి పెరుగుతున్నది. ఆదివారం జలాశయం నుంచి పది క్రస్ట్ గేట్లను 23 అడుగుల మేర ఎత్తి సాగర్‌కు నీటిని విడుదల చేస్తున్నారు. శ్రీశైలం : ఎగువ ప్రాంతాల నుంచి శ్రీశైల జలాశయానికి భారీగా వరద వస్తున్నది. క్రమంగా వరద ఉధృతి పెరుగుతున్నది. ఆదివారం జలాశయం నుంచి పది క్రస్ట్ గేట్లను 23 అడుగుల మేర ఎత్తి సాగర్‌కు నీటిని విడుదల చేస్తున్నారు. జలాశయానికి జూరాల గేట్ల ద్వారా 5,20,552 క్యూసెక్కులు, సుంకేసుల నుంచి 79,268 క్యూసెక్కులు, హంద్రీ నుంచి 27వేల క్యూసెక్కుల కలిపి.. మొత్తం 5,93,680 క్యూసెక్కుల నీరు ఇన్‌ఫ్లో రిజర్వాయర్‌కు చేరుతున్నది.కుడి, ఎడమ జల విద్యుత్పత్తి కేంద్రాల ద్వారా 64,759 క్యూసెక్కులు, 10 గేట్లు 23 అడుగుల ఎత్తు వరకు ఎత్తివేసి 5,18,650 క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు. జలాశయం మొత్తం అవుట్ ఫ్లో 5,83,409 క్యూసెక్కులు సాగర్‌కు వెళ్తోందని అధికారులు తెలిపారు. జలాశయం పూర్తిస్థాయి నీటినిల్వ 885 అడుగులు కాగా.. ప్రస్తుతం 882.70 అడుగులు ఉన్నది. పూర్తిస్థాయి నీటిసామర్థ్యం 215.80 టీఎంసీలు కాగా.. ప్రస్తుతం 202.9673 టీఎంసీల నీరు నిల్వ ఉన్నది

# ఏఐఎస్, సీసీఎస్ అధికారులకు

## ఇంటి అద్దె పెంపు.. ఏపీ సర్కార్ కీలక నిర్ణయం

ఏపీ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. రాజధాని పరిధిలో పనిచేసే అధికారులకు హెచ్ఆర్ఏ పెంపును కొనసాగించాలని నిర్ణయించింది. ఈ మేరకు ఏపీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ ఉత్తర్వులు జారీ చేశారు. ఏపీ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. రాజధాని పరిధిలో పనిచేసే అధికారులకు హెచ్ఆర్ఏ పెంపును కొనసాగించాలని నిర్ణయించింది. ఈ మేరకు ఏపీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ ఉత్తర్వులు జారీ చేశారు.ప్రస్తుతం ఏఐఎస్, సీసీఎస్ అధికారులకు బేసిక్ పేలో 30 శాతం ఇంటి అద్దె భత్యం ఇస్తున్నారు. దీన్ని 2026 జూన్ వరకు కొనసాగించాలని నిర్ణయించింది. ఇదిలా ఉంటే.. సీపీఎస్‌లో అఖిల భారత సర్వీస్ అధికారులకు ప్రభుత్వం జమ చేసే వాటాను భారీగా పెంచింది. ఎన్‌పీఎస్‌లో ప్రభుత్వం జమ చేసే వాటాను 10 శాతం నుంచి 14 శాతానికి పెంచింది. పెంచిన వాటాను 2019 ఏప్రిల్ 1వ తేదీ నుంచి వర్తింపజేయాలని ఏపీ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. డిప్యుటేషన్‌పై పనిచేసే ఏఐఎస్, సీసీఎస్ అధికారులకూ ఆదేశాలు వర్తింపజేయాలని పేర్కొంది . ఈ మేరకు తగిన చర్యలు తీసుకోవాలని ట్రెజరీలు, ఖాతాల డైరెక్టర్‌కు ఆదేశాలు జారీ చేసింది.

# వైసీపీ చేసిన పాపాలను మేం మోస్తున్నాం

## మంత్రి ఆనం సంచలన వ్యాఖ్యలు



గత వైసీపీ పాలనలో ఆధ్యాత్మిక ప్రాంతాల్లో కూడా విధ్వంసం జరిగిందని ఏపీ దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ఆరోపించారు. గత పాలకులు చెప్పుకోలేని విధంగా దేవాలయాల్లో తప్పులు చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గత వైసీపీ పాలనలో ఆధ్యాత్మిక ప్రాంతాల్లో కూడా విధ్వంసం జరిగిందని ఏపీ దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ఆరోపించారు. గత పాలకులు చెప్పుకోలేని విధంగా దేవాలయాల్లో తప్పులు చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దేవాలయాల్లో వైసీపీ పాలకులు చేసిన పాపాలను తామంతా మోస్తున్నామని వివరించారు. వారి పాపాలను కడిగే విధంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని తెలిపారు. రాష్ట్రంలో ఆధ్యాత్మికతకు కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని అన్నారు. దేవాలయాల్లో సామాన్యులకు ప్రాధాన్యత ఇస్తుందని స్పష్టం చేశారుకృష్ణా జిల్లా తోట్లవల్లూరులో మంత్రి ఆనం రామనారాయణరెడ్డి పర్యటించారు. గ్రామంలోని తోటల శివాలయంలో స్వామివారిని దర్శించుకున్న అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. సనాతన ధర్మం పాటిస్తూ ఆలయాలను అభివృద్ధి చేసేందుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి తెలిపారు. పూర్తి శాస్త్రోక్తంగా దేవాలయాల్లో భగవంతునికి పూజా కైంకర్యాలు జరిగేలా చర్చలు తీసుకుంటామని స్పష్టం చేశారు. తిరుమల పరకామణి అంశంపై శాసనమండలిలో వివరించామని తెలిపారు. తిరుమలలోని పరకామణి విషయంలో శాసనసభలో స్పీకర్ సమయం ఇవ్వకపోవడం వల్ల మాట్లాడలేకపోయామని తెలిపారు. అందుకే మండలిలో వివరణ ఇచ్చినట్లు చెప్పారు. రానున్న రోజుల్లో పూర్తి వివరాలను వెల్లడిస్తామని పేర్కొన్నారు.రాష్ట్రంలో 361 దేవాలయాల పునర్నిర్మాణానికి రూ.500 కోట్లు నిధులు మంజూరు చేసినట్లు మంత్రి వెల్లడించారు. ఖాళీగా ఉన్న దేవాలయాల ప్రాంగణాల్లో మొక్కలు నాటించే కార్యక్రమం చేపడతామని తెలిపారు. ఆధ్యాత్మికత, భగవాన్ నామస్మరణలతో ప్రతి ఒక్కరూ నిత్యం ఆనందంగా ఉండాలన్నదే కూటమి ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. పట్టణ ప్రాంతాల్లో ఉన్న అన్న క్యాంటీన్ల తరహాలోనే గ్రామీణ ప్రాంతాల్లోని దేవాలయాల్లో ఉచిత అన్నప్రసాదం అందిస్తామని తెలిపారు.

# రోడ్డు ప్రమాదంలో ఇద్దరు భవానీ భక్తులు మృతి



తూర్పు గోదావరి జిల్లాలో ఘోర ప్రమాదంజరిగింది.కాలినడకను విజయ వాడ దుర్గమ్మ దర్శనానికి కాలినడకన వెళ్తు న్న భవానీ భక్తుల పైకి కారు దూసుకెళ్లింది. తూర్పుగోదావరిజిల్లాలోఘోర ప్రమాద ంజరిగింది. కాలినడకను విజయవాడ దుర్గమదర్శనానికి కాలినడకన వెళ్తున్న భవానీ భక్తుల పైకి కారు దూసుకెళ్లింది. ఈ ప్రమాదంలో ఇద్దరు భవానీలు మృతి చెందారు. తూర్పు గోదావరి జిల్లా నల్లజర్ల మండలం పుల్లలపాడులో 16వ నంబర్ జాతీయ రహదారి గుండా కొంత మంది భవానీ భక్తులు కాలినడకను విజయవాడకు బయలు దేరారు.ఆదివారం అతివేగంగా వచ్చిన కారు భక్తులపైకి దూసుకెళ్లడంతో పకతి శివ(35), పక్ృతి శ్రీను( 22) అనే యువకులు మృతి చెందారు. ఈ గ్రుర్తించి కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. ఘటన పట్ల హోంమంత్రి అనిత దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు సానుభూతి తెలిపారు. రోడ్డుపై నడిచివెళ్లే భవానీ భక్తుల రక్షణకు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు

# ఉదయాన్నే బ్రష్ చేయొద్దు బోలెడు లాభాలు మిస్



మార్నింగ్ లేవగానే బ్రష్ చేయడం అందరికీ అలవాటు. కానీ ఉద్దేశపూర్వకంగానే ఈ పద్ధతిని మానుకోవాలని సూచిస్తున్నారు నిపుణులు. మనం రాత్రి పడుకున్నాక ఉత్పత్తి అయ్యే లాలాజలంలో విటమిన్ బి12 ఉంటుంది. ఈ విటమిన్ ను శరీరం తయారు చేయదు. కాబట్టి ఆహారం లేదా సప్లిమెంట్స్ ద్వారా తీసుకోవాల్సిన అవసరం ఉంది. దానికి బదులు ఉదయం పూట బ్రష్ చేసేకు ముందే.. నిద్ర లేవగానే నీళ్లు తాగితే ఆ లాలాజలంలోని విటమిన్ బి12 ను చిన్న ప్రేగు శోషించుకుంటుంది అంటున్నారు నిపుణులు. దీనివల్ల దంతక్షయం, దంత సమస్యలు దరిచేరవని సూచిస్తున్నారు. నోటి పుండ్లను నివారించడం, చిగుళ్ల ఆరోగ్యాన్ని మెరుగుపరచడం నుంచి నోటి కణజాల సమగ్రత, నరాల పనితీరు, హృదయనాళ ఆరోగ్యానికి మద్దతు ఇవ్వడం వరకు అనేక ప్రయోజనాలు ఉంటాయి. రక్త కణాలను ఏర్పరచడంలో, డిఎన్ఏ సృష్టి, జీవక్రియకు సహాయపడుతుంది.

# బ్రెయిన్ ఈటింగ్ అమీబాతో కేరళలో 20 మంది మృతి

**కేరళను వణికిస్తున్న బ్రెయిన్ ఈటింగ్ అమీబా**

**ఇప్పటి వరకు 69 కేసుల నమోదు**

**మృతుల్లో మూడు నెలల పసికందు కూడా**



'బ్రెయిన్-ఈటింగ్ అమీబా'గా పిలుస్తున్న నాగ్లేరియా ఫౌలెరీ కారణంగా ప్రైమరీ అమీబిక్ మెనింగోఎన్సెఫాలిటిస్ (పీఏఎం) వ్యాధి కేరళను వణికిస్తోంది. తాజా గణాంకాల ప్రకారం ఈ ఏడాది ఇప్పటివరకు రాష్ట్రంలో 69 కేసులు నమోదు కాగా, వారిలో 20 మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ వ్యాధికి గురైనవారిలో మూడు నెలల పసికందు నుంచి 91 ఏళ్ల వృద్ధుల వరకు ఉండటం గమనార్హం. ఈ అమీబా వెచ్చని, నిల్వ ఉన్న మంచినీటిలో నివసిస్తుంది. ముఖ్యంగా చెరువులు, నదులు, సరైన క్లోరినేషన్ లేని స్విమ్మింగ్ పూల్స్‌లో ఇది ఎక్కువగా ఉంటుంది. ఈ అమీబా కలుషితమైన నీటిలో స్నానం చేయడం లేదా ఈత కొట్టడం ద్వారా ముక్కు ద్వారా శరీరంలోకి ప్రవేశిస్తుంది. అక్కడి నుండి మెదడుకు చేరుకుని, మెదడు కణజాలాన్ని వేగంగా నాశనం చేస్తుంది. ఇది ప్రాణాంతకమైన మెదడు వాపుకు దారితీస్తుంది. ఈ వ్యాధి లక్షణాలు ప్రారంభంలో సాధారణ జ్వరం లేదా మెదడువాపు వ్యాధిని పోలి ఉంటాయి. వాటిలో తీవ్రమైన తలనొప్పి, జ్వరం, వాంతులు, మెడ పట్టేయడం, మూర్ఛ వంటివి ఉంటాయి. వ్యాధి ముదిరే కొద్దీ, స్పృహ కోల్పోవడం, కోమా వంటి లక్షణాలు కనిపిస్తాయి. ప్రపంచవ్యాప్తంగా ఈ వ్యాధి మరణాల రేటు 97 శాతం కాగా, కేరళలో మెరుగైన నిర్ధారణ, చికిత్స వల్ల మరణాల రేటు 24 శాతంగా ఉంది. కేసుల పెరుగుదల నేపథ్యంలో, కేరళ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా హైఅలర్ట్‌ను ప్రకటించింది. ప్రతి ఎన్సెఫాలిటిస్ కేసును నిశితంగా పరిశీలించాలని ఆదేశాలు జారీ చేసింది. దీనివల్ల అమీబా కేసులను త్వరగా గుర్తించడం సాధ్యమైంది. ప్రజలు కలుషిత నీటిలో స్నానం చేయకుండా, ఈత కొట్టకుండా జాగ్రత్త వహించాలని ఆరోగ్య శాఖ సూచించింది. కేంద్ర ప్రభుత్వం కూడా ఈ వ్యాప్తిపై నిఘా పెట్టింది. జాతీయ వ్యాధి నియంత్రణ కేంద్రం (ఎన్‌సీడీసీ) సహాయంతో చర్యలు తీసుకుంటోంది. ఈ వ్యాధి విషయంలో ప్రజలు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని, లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్య సహాయం తీసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు.

# అంతరించిపోతున్న పక్షి జాతి కోసం 50 కోట్లు ఖర్చు

**అత్యంత అరుదైన పక్షి 'కలివికోడి' సంరక్షణకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల కృషి**

**కొండూరు సమీపంలో 3 వేల ఎకరాల్లో అభయారణ్యం ఏర్పాటు**

**తొలిసారిగా 1848లో పెన్నా నది పరీవాహక ప్రాంతంలో గుర్తింపు**



అంతరించిపోతున్న ఓ పక్షి జాతిని సంరక్షించేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రూ.కోట్లల్లో ఖర్చు చేస్తున్నాయి. ఏకంగా 3 వేల ఎకరాల్లో అభయారణ్యం ఏర్పాటు చేశాయి. ఎనభైలలోనే అంతరించిపోయిందనుకున్న పక్షి 'కలివికోడి' కోసం తిరుపతి ఎస్వీయూ పరిశోధకుల బృందం నాలుగేళ్ల పాటు అన్వేషణ జరిపింది. వైఎస్సార్ కడప జిల్లా బద్వేలు ప్రాంతంలోని లంకమలలో 2002లో ముంబయి నేచురల్ హిస్టరీ సొసైటీ ఈ పక్షి పాదముద్ర, కూతను రికార్డు చేసింది. జిల్లాలోని కొండూరు సమీపంలోని చిట్టడవుల్లో ఈ పక్షుల జాడ కనిపించడంతో ప్రభుత్వం అక్కడ 3 వేల ఎకరాల్లో శ్రీలంకమల్లేశ్వర అభయారణ్యాన్ని ఏర్పాటుచేసింది. అక్కడ కలివికోడి ఉనికిని గుర్తించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రూ.50 కోట్ల వరకూ వెచ్చించాయి. పక్షి పరిశోధక బృందం సభ్యులు గత జులై, ఆగస్టు నెలల్లో అక్కడ వారాల తరబడి పరిశోధనలు సాగించి ఈ పక్షిని గుర్తించారు. వాటి కూతను రికార్డు చేశారు. కలివికోడి సుమారు 27 సెంటీమీటర్ల పొడవు ఉంటుందని, దీని కూత దాదాపు 200 మీటర్ల దూరం వరకు వినిపిస్తుందని పరిశోధకులు చెబుతున్నారు. ఎగిరే సామర్థ్యం లేకపోవడంతో కలివికోడి దట్టమైన పొదల్లో నివసిస్తుంటుందని తెలిపారు. పగటిపూట నిద్రించడం, రాత్రిపూట ఆహారం కోసం అన్వేషించడం కలివికోడి లక్షణమని, గులక రాళ్లను సేకరించి వాటి మధ్య గుడ్లు పెడతాయని పేర్కొన్నారు. తొలిసారిగా 1848లో పెన్నా నది పరీవాహక ప్రాంతంలో కలివికోడి కనిపించిందని పరిశోధకులు తెలిపారు. అనంతరం 1985 జనవరి 5న రెడ్డిపల్లె వాసి చిన్న ఐతన్న ఈ పక్షిని పట్టుకుని అటవీశాఖ అధికారులకు అప్పగించారు. ఆ తర్వాత ఈ జాతి అంతరించిపోయినట్లు పక్షిశాస్త్ర నిపుణులు చెబుతూ వచ్చారు.

# జికా వైరస్..



కరోనా నుంచి కాస్త ఊపిరి తీసుకున్న ప్రజలకు ఎప్పటికప్పుడు ఏవో ఒక అంటు వ్యాధుల భయాలు వెంటాడుతూనే ఉంటున్నాయి. భారత్‌లో తాజాగా జికా వైరస్ వేగంగా విస్తరిస్తోంది. దీంతో అనేక మంది ఈ వ్యాధి బారిన పడి బాధితులుగా మారుతున్నారు. దీంతో కేంద్ర ప్రభుత్వం అలర్ట్ జారీ చేసింది. రాష్ట్రాలు దీని విషయంలో అప్రమత్తంగా ఉండాలని పిలుపు నిచ్చింది. మహారాష్ట్రలో ఈ కేసులు వేగంగా విస్తరిస్తున్నట్లు లెక్కలు చెబుతున్నాయి. దీంతో రాష్ట్రాలకు కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ అలర్ట్ జారీ చేసింది. ఆసుపత్రుల్లో ఈ విషయమై ఓ నోడల్ ఆఫీసర్‌ని నియమించాలని సూచించింది. దీన్ని నియంత్రించేందుకు పాఠశాలలు, నిర్మాణ స్థలాలు, ఆఫీసులు.. తదితర చోట్ల ప్రత్యేకమైన దృష్టిని సారించాలని తెలిపింది. జికా వైరస్ ప్రధానంగా ఏడిస్ దోమల ద్వారా వ్యాప్తి చెందుతుంది. అవి మనల్ని కుడితే మనలోకి ఈ వైరస్ ప్రవేశిస్తుంది. అలా ఇది మన రక్తంలోకి చేరిపోతుంది. మల్టిప్లై అయి ఇన్‌ఫెక్షన్‌ని కలిగిస్తుంది. లైంగిక సంపర్కం, గర్భవతి అయిన స్త్రీ ప్రసవించినప్పుడు తల్లి నుంచి శిశువుకు, రక్త మార్పిడి ద్వారా వ్యాప్తి చెందుతుంది. ఈ ఇన్‌ఫెక్షన్ వల్ల మనలో కిడ్నీలు, కాలేయం, గుండె, కళ్లు, మెదడు ప్రభావితం అయ్యే అవకాశాలు ఉంటాయి. వాటి విధులను అవి సరిగ్గా నిర్వర్తించలేకపోవడంతో మనకు అనారోగ్యం ఎక్కువ అవుతుంది. గర్భంతో ఉన్న స్త్రీలకు ఈ ఇన్‌ఫెక్షన్ కలిగితే శిశువులో ఎదుగుదల లోపాలు కనిపిస్తాయి. దీంతో వారు బర్త్ డిఫెక్ట్స్‌తో పుట్టే అవకాశాలు ఉంటాయి. ఒళ్లు నొప్పులు, జ్వరం, చర్మంపై దద్దుర్లు, కీళ్ల నొప్పులు, కళ్లు ఎర్రబడటం లాంటి లక్షణాలు కనిపిస్తే అది జికా ఏమోనని మనం అనుమానించాల్సిందే. అయితే ఇది ప్రాణాంతకమైన వ్యాధి కాదని గుర్తుంచుకోవాలి. అలా అని దీన్ని తేలిగ్గానూ తీసుకోకూడదు. ఇది ఒకసారే అనేక రకాల అవయవాల మీద ప్రభావం చూపిస్తే ప్రాణాంతకం కూడా కావచ్చు. కాబట్టి దోమలు కుట్టకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. చుట్టుపక్కల నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలి. ఒకవేళ లక్షణాలు కనిపిస్తే ఆలస్యం చేయకుండా వైద్యుడిని సంప్రదించాలి.

# ఇన్ఫెక్షన్లు, జబ్బులు రాకుండా ఉండాలంటే..!

చక్కని మట్టివాసన, స్వచ్ఛమైన, చల్లటి గాలులు...మొత్తానికి వర్షాకాలం వచ్చేసింది. దీంతో మండే ఎండలనుంచి భారీ ఊరట లభించింది. కానీ వర్షాకాలంలో వచ్చే ఆరోగ్య సమస్యల పట్ల అప్రమత్తంగా ఉండాలి.ముఖ్యంగా చిన్నపిల్లలు, పెద్దవారి ఆరోగ్యం పట్ల మరింత శ్రద్ధ వహించాలి. ఎందుకంటే హాయినిచ్చే చిరుజల్లులే జలుబు, జ్వరం, అలెర్జీలు , ఇన్ఫెక్షన్ల ప్రమాదాన్ని కూడా మోసుకొస్తాయి. ఆహారం, నీరు కలుషితమయ్యే అవకాశాలూ ఎక్కువే. అందుకే రోగ నిరోధక శక్తిని పెంచే, పోషకాలను అందించే ఆహారాన్ని తీసుకోవాలి. అవేంటో చూద్దాం రండి.

వర్షాకాలంలో వాతావరణం తేమగా ఉంటుంది. ఫలితంగా వ్యాధికారక క్రిములు చెలరేగే అవకాశం ఉంది. దీంతో రోగనిరోధక వ్యవస్థ ప్రభావితమవుతంది. తేమ గట్‌లో హానికరమైన బ్యాక్టీరియా , శిలీంధ్రాల పెరుగుదలను కూడా పెంచుతుంది. ఇది గట్ ఫ్లోరాకు అంతరాయం కలిగిస్తుంది. ఇన్ఫెక్షన్లు చుట్టుముట్టుతాయి. కలుషితమైన ఆహారం, నీరుతో రోగాలు ప్రబలుతాయి. సాధ్యమైనంతవరకు ఈ సీజన్‌లో కాలి చల్లార్చిన నీళ్లను తాగాలి. ఆహారాలను కూడా వేడి వేడిగా తినడం ఉత్తమం. వంట ఇంట్లో సులభంగా లభించే పదార్థాలతో ఆరోగ్యాన్ని కాపాడు కోవచ్చు. పసుపు :మన నిత్యం ఆహారంలో పసుపును చేర్చుకోవాలి. ఇందులోని కర్కుమిన్ శక్తి వంతమైన యాంటీ ఇన్ఫ్లమేటరీ, యాంటీఆక్సిడెంట్‌గా పనిచేస్తుంది. ఇది రోగనిరోధక శక్తిని పెంచి,అలెర్జీ రాకుండా కాపాడుతుంది. అల్లం: యాంటీ ఇన్ఫ్లమేటరీ ,యాంటీ మైక్రోబయల్ ఏజెంట్ అంది. ఇది జీర్ణక్రియకు సహాయప డుతుంది. వాపును తగ్గిస్తుంది. శ్వాసకోశ సమస్యలతో పోరాడటానికి సహాయ పడుతుంది. వెల్లుల్లి: యాంటీ బయాటిక్, యాంటీవైరల్ లక్షణాల పవర్‌హౌస్ వెల్లుల్లి. రోగనిరోధక వ్యవస్థను బలప రుస్తుంది, జలుబు, దగ్గు, ఇతర ఇన్‌ఫెక్షన్లను నివారిం చడంలో సాయ పడుతుంది. పెరుగు : ప్రోబయోటిక్స్‌తో నిండిన పెరుగు మెరుగైన జీర్ణక్రియకు తోడ్పడుతుంది. ఆరోగ్య కరమైన గట్ బ్యాక్టీరియాను ప్రోత్సహిస్తుంది. రోగనిరోధక శక్తిని పెంచి జీర్ణశయాంతర ఇన్ఫెక్షన్లను నివారిస్తుంది. కాకరకాయ:కాకర యాంటీ మైక్రోబయల్లక్షణాలు జీర్ణవ్యవస్థను శుభ్రపరుస్తాయి.రక్తంలో చక్కెర నిర్వహణలో సహాయపడతాయి అలాగే ఈ సీజన్‌లోలభించే బీర,సొర లాంటి తీగ జాతి కూరగాయలు ఎక్కువగా తీసుకోవాలి.



**తాజా ఆకుకూరలు :** తోటకూర, బచ్చలికూర, పాలకూర తదితర ఆకుకూరలనుఎక్కువగా తీసుకోవాలి. విటమిన్లు, ఖనిజాలు యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా లభిస్తాయి. రోగనిరోధక శక్తిని బలోపేతం చేసి,ఇన్ఫెక్షన్ల ప్రమాదాన్ని తగ్గిస్తాయి.

సిట్రస్ పండ్లు: రోగ నిరోధక శక్తిని పెంచే సిట్రస్ పండ్లను ఎక్కువగా తీసుకోవాలి. నారింజ, నిమ్మలో విటమిన్ సీ పుష్కలంగా ఉంటుంది. కీలకమైన రోగనిరోధక శక్తిని పెంచుతుంది.

**తులసి:** ఆయుర్వేదంలో తులసి ఔషధ గుణాలకు అపారమైన ప్రాముఖ్యత ఉంది. రోగ నిరోధక శక్తిని పెంచే సామర్థ్యాలతో పాటు , తులసి చికాకు కలిగించే అలెర్జీ లక్షణాలతో పోరాడుతుంది. తాజా తులసి ఆకులను నమలవచ్చు. లేదా టీలో నాలుగు తులసి ఆకులు వేసుకున్నా మంచిదే. ముఖ్యంగా చిన్నపిల్లలకు కొద్దిగా అల్లం, తులసి ఆకులతో మరగించిన నీళ్లకు కొద్దిగా తేనె కలిపి తాగిస్తే మంచిది.

వీటితో పాటు చల్లని వాతావరణానికి దూరంగా ఉండాలి. పిల్లలు, పెద్దవాళ్లు చలినుంచి కాపాడే ఉలెన్ దుస్తులు వాడాలి. అలాగే బహిరంగ ప్రదేశాల్లో మాస్క్ ధరించడం వంటి జాగ్రత్తలు తీసుకోవాలి.

# ప్రతి ముగ్గురు భారతీయుల్లో ఒకరు ఈ ప్రమాదకరమైన వ్యాధితో బాధపడుతున్నారు"



చాలా మందిలో, ఫ్యాటీ లివర్ సమస్యలు మధుమేహం, అధిక రక్తపోటు, గుండె జబ్బులు మరియు అనేక ఇతర వ్యాధుల ముందు ఉంటాయి. ఫ్యాటీ లివర్ చాలా ప్రమాదకరమైన వ్యాధి. దీని వల్ల చాలా ప్రమాదకరమైన వ్యాధులు వస్తాయి. భారత్‌లో ఈ వ్యాధి వేగంగా విస్తరిస్తోంది. భారతీయుల్లో ముగ్గురిలో ఒకరికి ఫ్యాటీ లివర్ వ్యాధి ఉంది. ఈ విషయాన్ని కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ ఇటీవల ఓ సదస్సులో తెలిపారు. నాన్-ఆల్కహాలిక్ ఫ్యాటీ లివర్ డిసీజ్ అనేది సాధారణ జీవక్రియ కాలేయ రుగ్మత అని నిపుణులు చెబుతున్నారు, ఇది తరువాత సిర్రోసిస్ మరియు ప్రైమరీ లివర్ క్యాన్సర్‌గా మారుతుంది. చాలా మందిలో, ఫ్యాటీ లివర్ సమస్యలు మధుమేహం, అధిక రక్తపోటు, గుండె జబ్బులు మరియు అనేక ఇతర వ్యాధుల ముందు ఉంటాయి.

**కొవ్వు కాలేయం అంటే ఏమిటి?.....**

శరీరంలో ప్రోటీన్, లిపిడ్ మరియు బిలిరుబిన్‌లను నియంత్రించడానికి కాలేయం పనిచేస్తుంది. ఆహారంలో ఎక్కువ కొవ్వు మరియు కేలరీలు తీసుకోవడం మరియు తక్కువ శారీరక శ్రమ చేయడం వల్ల కాలేయంలో కొవ్వు పేరుకుపోతుంది, దీనిని ఫ్యాటీ లివర్ అంటారు. ఈ సమస్య మద్యపానం చేసేవారిలోనే కాకుండా అధిక బరువు మరియు %దీవీ×% ఉన్న తాగనివారిలో కూడా ఎక్కువగా ఉంటుంది.

**ఫ్యాటీ లివర్ పెరగడానికి కారణాలు....**

భారత్, యూరప్ దేశాల్లో జీవనశైలి, ఆహారంలో చాలా మార్పులు చోటుచేసుకున్నాయని, వీటి కారణంగా మధుమేహం, ఊబకాయం వంటి మెటబాలిక్ సిండ్రోమ్స్ పెరుగుతున్నాయని డాక్టర్ జితేంద్ర సింగ్ తెలిపారు. దీని కారణంగా, నాన్-ఆల్కహాలిక్ ఫ్యాటీ లివర్ వ్యాధి కేసులు కూడా పెరుగుతున్నాయి. తక్కువ బరువు ఉన్న వ్యక్తులు కూడా ఎక్కువ ప్రమాదంలో ఉన్నారు. నాన్-ఆల్కహాలిక్ ఫ్యాటీ లివర్ డిసీజ్ మరియు ఆల్కహాలిక్ లివర్ డిసీజ్ స్టీటోసిస్ నుండి స్టీటోహెపటైటిస్ సిర్రోసిస్ మరియు హెచ్‌సిసి వరకు ఒకే విధమైన ప్రభావాలను చూపుతాయి. భారతదేశంలో, ఈ వ్యాధి చాలా తక్కువ బరువు ఉన్నవారిలో దాదాపు 20% మందిలో సంభవిస్తుంది, అయితే పాశ్చాత్య దేశాలలో, నాన్-ఆల్కహాలిక్ ఫ్యాటీ లివర్ వ్యాధి యొక్క చాలా సందర్భాలలో ఊబకాయానికి సంబంధించినవి. మీ ఆహారంలో కొవ్వు మరియు కార్బోహైడ్రేట్‌లను తగ్గించండి., శారీరక శ్రమను పెంచండి., కొవ్వు కాలేయాన్ని తగ్గించడం గురించి మీ డాక్టర్‌తో మాట్లాడండి.

# ఈఎంఐలు కట్టేవారికి షాక్..!



దేశంలోని అతిపెద్ద ప్రైవేట్ రంగ బ్యాంకు హెచ్‌డీఎఫ్‌సీ కస్టమర్లకు షాక్ తగిలింది. హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ కొన్ని పీరియడ్ లోన్‌లపై ఎంసీఎల్‌ఆర్‌ని సవరించింది. ఇది హోమ్ లోన్‌లు, పర్సనల్ లోన్‌లు, ఆటో లోన్‌లతో సహా అన్ని రకాల ఫ్లోటింగ్ లోన్‌ల ఈఎంఐని ప్రభావితం చేస్తుంది. ఎంసీఎల్‌ఆర్ పెరిగినప్పుడు, రుణ వడ్డీ పెరుగుతుంది. ఇప్పటికే ఉన్న కస్టమర్ల ఈఎంఐ పెరుగుతుంది. ఈ కొత్త రేట్లు ఈరోజు జూలై 8 నుంచి అమలులోకి వచ్చాయి. హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ మార్జినల్ కాస్ట్ ఆఫ్ ఫండ్స్-బేస్డ్ లెండింగ్ రేట్ (ఎంసిఎల్‌ఆర్) బెంచ్‌మార్క్ 9.05% నుంచి 9.40% మధ్య ఉండగా బ్యాంక్ దీన్ని 0.10 శాతం వరకు పెంచింది.

**కొత్త ఎంసీఎల్‌ఆర్‌లు ఇవే..**

- హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ ఓవర్‌నైట్ ఎంసీఎల్‌ఆర్ 8.95 నుంచి 9.05 శాతానికి పెరిగింది.
- ఒక నెల ఎంసీఎల్‌ఆర్ 9 శాతం నుంచి 9.10 శాతానిక పెరిగింది.
- మూడు నెలల ఎంసీఎల్‌ఆర్ కూడా 9.15 శాతం నుంచి9.20 శాతానికి పెరిగింది.
- ఆరు నెలల ఎంసీఎల్‌ఆర్ 9.30 శాతం నుంచి 9.35 శాతానికి పెరిగింది.
- ఒక సంవత్సరం కంటే ఎక్కువ కాలానికి ఎంసీఎల్‌ఆర్ 9.30 శాతం నుంచి 9.40 శాతానికి పెరిగింది.

(ఇది అనేక రకాల రుణాలకు అనుసంధానమై ఉంటుంది)

- 2 సంవత్సరాల కంటే ఎక్కువ కాలానికి ఎంసీఎల్‌ఆర్ 9.30 శాతం నుంచి 9.40 శాతానికి పెరిగింది.
- 3 సంవత్సరాల కంటే ఎక్కువ కాలానికి ఎంసీఎల్‌ఆర్ 9.35 శాతం నుంచి 9.40 శాతానికి పెరిగింది.

## మీ పేరు మీద ఎన్ని సిమ్ కార్డులు ఉన్నాయో చెక్ చేసుకోండి

# లేకుంటే మీకు భారీ జరిమానా తప్పదు..



హైదరాబాద్: ప్రభుత్వం ప్రతి ఐదేళ్లలో ప్రజలకు ఏదో ఒక మెలిక పెడుతోంది. ఇప్పుడు తాజాగా సిమ్ కార్డుల పరిమితిపై దృష్టి సారించింది. గతంలో గుర్తింపు కార్డు ఏదో ఒకటి ఉంటే సరిపోయేది. తర్వాత రాను రాను నియమాలు పెంచేశారు. గతంలో రెసిడెన్స్ సర్టిఫికేట్, ఎడ్యుకేషన్ సర్టిఫికేట్, ఇన్కమ్ సర్టిఫికేట్, కేస్ట్ సర్టిఫికేట్ ఇలా ఉంటుండేవి. వాటి తర్వాత రేషన్ కార్డు, ఓటర్ కార్డు, పాన్ కార్డు, ఆధార్ కార్డు అంటూ నియమాలు పెంచేశారు. ఇప్పుడు తాజాగా మీకు ఎన్ని సిమ్ కార్డులు ఉండాలో ఆంక్ష పెడుతున్నారు. అసలు టెలికామ్ చట్టం ఏమి చెబుతోంది? ఒక వ్యక్తి (జమ్మూకశ్మీర్, అస్సాం, ఈశాన్య రాష్ట్రాలు తప్పించి) ఏ రాష్ట్ర పౌరుడైనా తన పేరిట తొమ్మిది వరకు సిమ్ కార్డులు కలిగి ఉండొచ్చని నియమం ఉంది. కొత్త టెలికామ్ చట్టం 2023 ప్రకారం నిర్ధారించిన దానికన్నా ఎక్కువ సిమ్ కార్డులు ఉంటే బాధ్యుడిని చేస్తారు. మీరు ఆరు లేక తొమ్మిది కన్నా ఎక్కువ సిమ్ కార్డులను కలిగి ఉంటే మీరు పెనాల్టీ చెల్లించాల్సి ఉంటుంది. మొదటి సారి చేసే అపరాధానికి రూ. 50000 పెనాల్టీ, తర్వాత అదే తప్పు చేస్తే రూ.200000 వరకు పెనాల్టీ పెరుగుతుంది. ప్రస్తుతానికి సిమ్ కార్డులపై పరిమితి ఖచ్చితంగా ఆచరించనప్పటికీ, మోసపూరితంగా సిమ్ కార్డులు తీసుకుంటే మూడేళ్ల జైలు శిక్ష, రూ. 50 లక్షల వరకు జరిమాన పడే అవకాశం ఉంది. నిర్ణీత పరిమితికి మించి మీరు సిమ్ కార్డులు కలిగి ఉంటే, లేదా మీ పేరిట వేరే వారు సిమ్ కార్డులు తీసుకున్నా మీరు భాధ్యులు కావొచ్చు. మీ పేరిట ఎన్ని సిమ్ కార్డులున్నవి ట్రాక్ చేసుకోండి. మీ పేరు మీద వేరే వారు సిమ్ కార్డు తీసుకుని మోసపూరిత వ్యవహారాలకు ఉపయోగిస్తే%ొొ%మీకు ముప్పు రావొచ్చు. అందుకనే మీ పేరిట ఎన్ని సిమ్ కార్డులు ఉన్నాయన్నది చెక్ చేసుకోండి. అందుకు మీరు 'సంచార్ సాథీ' సైట్ అనే పోర్టల్ కు వెళ్లి అప్పుడప్పుడు చెక్ చేసుకోవాలి. సంచార్ సాథీ పోర్టల్ మీ ఆధార్ కార్డుతో ఎన్ని సిమ్ కార్డులు ఉన్నాయో చూపుతుంది. దానిలో మీకు మూడు ఆప్షన్లు కనిపిస్తాయి- అవి: 'నాట్ మై నంబర్', 'నాట్ రిక్వయిర్డ్', 'రిక్వయిర్డ్' అని మూడు ఆప్షన్లు ఉంటాయి. మీరు మీకు కావలసిన ఆప్షన్ పై క్లిక్ చేయాల్సి ఉంటుంది. తన పేరిట తొమ్మిది కన్నా ఎక్కువ సిమ్ కార్డులున్న వారు రీ-వెరిఫికేషన్ చేసుకోవలసి ఉంటుంది. మీ మొబైల్ నంబర్ రీ-వెరిఫికేషన్ కోసం ఫ్లాగ్ అయి ఉంటే మీరు మూడు ఆప్షన్లలో ఏదో ఒకటి చేయాల్సి ఉంటుంది. ఆ మూడు ఆప్షన్లు: సరెండర్/ ట్రాన్స్ ఫర్/ డిస్ కనెక్షన్. నిర్ధారిత సంఖ్య కన్నా ఎక్కువ సిమ్ కార్డులు ఉంటే మీకు నోటీస్ రావొచ్చు. నోటీసు రాక ముందే మీరు మీ పరిమితిలో ఉంటే మీకు ఎలాంటి పెనాల్టీ పడదు. కానీ నోటీసు వచ్చిందో పెనాల్టీ తప్పదని నిపుణులు హెచ్చరిస్తున్నారు. కనుక తస్మాత్ జాగ్రత్త!

# సెలబ్రిటీలకు షాక్ ఇవ్వబోతున్న ఈడీ..! రూ.కోట్ల విలువైన ఆస్తులను అటాచ్ చేసేందుకు సన్నాహాలు..!




ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్‌పలువురు క్రీడాకారులతో పాటు నటీనటులకు చెందిన రూ.కోట్ల విలువ చేసే ఆస్తులను స్వాధీనం చేసుకునేందుకు సన్నాహాలు చేస్తోంది. ఆన్‌లైన్ బెట్టింగ్, గేమింగ్ ప్లాట్‌ఫామ్ వన్ ఎక్స్‌బెట్‌కు సంబంధించిన కేసులో మనీలాండరింగ్ నిరోధక చట్టం కింద కేంద్ర ఏజెన్సీ ఈ చర్యలు తీసుకోబోతున్నది. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్‌పలువురు క్రీడాకారులతో పాటు నటీనటులకు చెందిన రూ.కోట్ల విలువ చేసే ఆస్తులను స్వాధీనం చేసుకునేందుకు సన్నాహాలు చేస్తోంది. ఆన్‌లైన్ బెట్టింగ్, గేమింగ్ ప్లాట్‌ఫామ్ వన్ ఎక్స్‌బెటకు సంబంధించిన కేసులో మనీలాండరింగ్ నిరోధక చట్టం కింద కేంద్ర ఏజెన్సీ ఈ చర్యలు తీసుకోబోతున్నది. ఆ కంపెనీ నుంచి వచ్చిన డబ్బులను చాలామంది సెలబ్రిటీలు ఉపయోగిస్తున్నట్లుగా ప్రాథమిక దర్యాప్తులో వెల్లడైందని ఈడీ అధికారులు పేర్కొన్నారు. చట్టం ప్రకారం.. అటాచ్ చేయబడే ఆస్తుల్లో భారత్‌తో పాటు విదేశాల్లోనూ అనేక ఆస్తులను గుర్తించినట్లు సమాచారం. ఎండార్స్‌మెంట్ ఫీజులను ఉపయోగించడాన్ని చట్టం దృష్టిలో 'క్రిమినల్ ఇన్‌కం' ఈడీ పరిగణిస్తోంది. ఆన్‌లైన్ బెట్టింగ్ కంపెనీల నుంచి వచ్చిన ఎండార్స్‌మెంట్ ఫీజులను ఉపయోగించి అనేక మంది సెలబ్రిటీలు ఆస్తులను కొనుగోలు చేస్తున్నారని ఏజెన్సీ దర్యాప్తులో తేలింది. ఈడీ నిఘాలో ఉన్న ఆస్తుల్లో భారత్‌తో పాటు విదేశాల్లో ముఖ్యంగా యూఏఈలో స్థిరచరాస్తులు ఉన్నాయి. ప్రస్తుతం సెంట్రల్ ఏజెన్సీ ప్రస్తుతం ఆస్తులను పరిశీలిస్తుండగా.. త్వరలోనే తాత్కాలిక అటాచ్‌మెంట్ కోసం ఉత్తర్వులు జారీ చేయనున్నారు. అవసరమైన ఆమోదం కోసం ఈ ఆర్డర్ పీఎంఎల్‌ఏ (%ూమీూా%) అథారిటీకి పంపనున్నారు. ఆమోదం లభిస్తే ప్రత్యేక కోర్టులో ఈడీ చార్జిషీట్ దాఖలు చేయనున్నది. ఆయా ఆస్తులను శాశ్వతంగా జప్తు చేయనున్నారు. అయితే, గత కొద్దిరోజులుగా ఈడీ పలువురు ప్రముఖ క్రికెటర్లతో పాటు సినీ నటులను ప్రశ్నించిన విషయం తెలిసిందే. ఈడీ జాబితాలో మాజీ క్రికెటర్లు యువరాజ్ సింగ్, సురేష్ రైనా, రాబిన్ ఉతప్ప, శిఖర్ ధావన్, నటుడు సోను సూద్, తృణమూల్ కాంగ్రెస్‌మాజీ ఎంపీ మిమి చక్రవర్తి, బెంగాలీ నటుడు అంకుష్ హజ్రా పేర్లు సైతం ఉన్నారు. అదే సమయంలో పలువురు సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్లు సైతం ఈడీ రాడార్‌లో ఉన్నారు. ఆన్‌లైన్ బెట్టింగ్ కేసులో వారిని కూడా ఈడీ ప్రశ్నించింది. పీఎంఎల్‌ఏ సెక్షన్ 50 కింద ఏజెన్సీ ప్రశ్నిస్తోంది. బ్యాంకు ఖాతాలు, పరిశీలిస్తున్నది. ఈడీ ఆన్‌లైన్ బెట్టింగ్ కంపెనీని ఎలా సంప్రదించారు? ఏ ఛానెల్ ద్వారా (హవాలా/బ్యాంకింగ్) చెల్లింపు జరిగింది? భారతదేశంలో లేదా విదేశాల్లో చెల్లింపులు జరిగాయా? ఆర్థిక లావాదేవీ సమయంలో భారత్‌లో ఆన్‌లైన్ బెట్టింగ్ చట్టవిరుద్ధమని తెలుసా? అని ఈడీ ఆయా సెలబ్రెటిలను ప్రశ్నించింది. ఆన్‌లైన్ బెట్టింగ్ కోసం ఉపయోగించే ప్లాట్‌ఫారమ్‌లు, కంపెనీల నుంచి పొందిన ఎండార్స్‌మెంట్ ఫీజుల ద్వారా సంపాదించిన ఏదైనా ఆస్తి నేరం మార్గంలో వచ్చిన ఆదాయమేనని ఈడీ వర్గాలు పేర్కొంటున్నాయి. ఏజెన్సీ ఆయా ఆస్తులను స్వాధీనం చేసుకుని నిందితులపై కఠిన చర్యలు తీసుకోనున్నది. బాలీవుడ్ నటి ఊర్వశి రౌతేలా సైతం భారత్ %ూఅవశదీవ్% బ్రాండ్ అంబాసిడర్‌గా ఉన్న విషయం తెలిసిందే. ఈ కేసులో ఈడీ ఆమెకు సైతం సమన్లు జారీ చేసింది. ఊర్వశి విదేశీ పర్యటనలో ఉన్నందున ఈడీ విచారణకు హాజరు కాలేదు. అదే సమయంలో పలువురు ఆటగాళ్లతో పాటు నటీనటులు వాంగ్మూలం ఇవ్వలేదు. భారత్‌లో ఆన్‌లైన్ బెట్టింగ్ నియంత్రణలో ఉంది. %ూఅవశఎవ్% ద్వీప దేశమైన కురాకోలో నమోదైన కంపెనీ. వెబ్‌సైట్, మొబైల్ యాప్ దాదాపు 70 భాషల్లో అందుబాటులో ఉంది. రూ.వేలకోట్ల విలువైన బెట్టింగ్ జరిగే ఈ ప్లాట్‌ఫారమ్‌పై ఇప్పటి వరకు ఈడీ నేరుగా ఎలాంటి వ్యాఖ్యలు చేయలేదు. కానీ, ఇటీవల భారత ప్రభుత్వం ఆన్‌లైన్ గేమింగ్‌ను నిషేధిస్తూ ఒక చట్టాన్ని చేసింది. ఓ అంచనా ప్రకారం.. నిషేధానికి ముందు భారతదేశంలో దాదాపు 22 కోట్ల మంది వినియోగదారులు వివిధ ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌లకు కనెక్ట్ అయ్యారు. ఇందులో సగం క్రమం తప్పకుండా యాక్టివ్‌గా ఉండేవారని సమాచారం

# టారిఫ్‌తో వృద్ధికి ముప్పే అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్




విధిస్తున్న ప్రతీకార సుంకాలతో భారత్ ఉక్కిరిబిక్కిరి అవుతున్నది. దేశీయ ఫార్మా ఎగుమతులపై 100 శాతం టారిఫ్‌లను విధిస్తూ ట్రంప్ తీసుకున్న తాజా నిర్ణయంతో ఫార్మా రంగ సంస్థలు ఆందోళన చెందుతున్నాయి. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధిస్తున్న ప్రతీకార సుంకాలతో భారత్ ఉక్కిరిబిక్కిరి అవుతున్నది. దేశీయ ఫార్మా ఎగుమతులపై 100 శాతం టారిఫ్‌లను విధిస్తూ ట్రంప్ తీసుకున్న తాజా నిర్ణయంతో ఫార్మా రంగ సంస్థలు ఆందోళన చెందుతున్నాయి. ఈ ప్రతీకార సుంకాలతో దేశీయ వృద్ధిరేటు కూడా ఢీలా పడే ప్రమాదం ఉన్నదని ప్రముఖ రేటింగ్ ఏజెన్సీ క్రిసిల్ అనుబంధ సంస్థయైన క్రిసిల్ ఇంటెలిజెన్స్ తన నివేదికలో వెల్లడించింది. సెప్టెంబర్ నెలకుగాను విడుదల చేసిన రిపోర్ట్‌లో ఈ విషయాన్ని స్పష్టంచేసింది. దేశీయ వినిమయం భారీగా పుంజుకున్నప్పటికీ అంతర్జాతీయ స్థాయిలో ఎగుమతులు ఢీలా పడే ప్రమాదం ఉన్నదని హెచ్చరించింది. పెట్టుబడులపై కూడా..దేశీయ వస్తువులపై ట్రంప్ టారిఫ్ బాంబు వేయడంతో ఇప్పటికే ఢీలా పడిన పరిశ్రమ రంగాలు తాజాగా సుంకం విధించడంతో ఫార్మా రంగ సంస్థలపై తీవ్ర స్థాయిలో ప్రభావం చూపనున్నదని తన నివేదిక వెల్లడించింది. దీంతోపాటు దేశీయంగా పెట్టుబడులు పెట్టేవారు వెనుకంజ వేసే అవకాశాలు కూడా ఉన్నాయని పేర్కొంది. అయినప్పటికీ ద్రవ్యోల్బణం తగ్గుముఖం పట్టడం, వడ్డీరేట్ల కోతల ద్వారా దేశీయ వినిమయం పుంజుకోనుండటంతో వృద్ధికి బాటలు వేయనున్నదని అభిప్రాయపడింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంలో భారత వృద్ధిరేటు ఐదు త్రైమాసికాల గరిష్ఠ స్థాయి 7.8 శాతంగా నమోదైంది. క్రితం ఏడాది ఇదే త్రైమాసికంలో నమోదైన 7.4 శాతం కంటే ఇది అధికం. అలాగే ధరల సూచీ 3.5 శాతానికి తగ్గుముఖం పట్టడంతో రిజర్వు బ్యాంక్ వడ్డీరేట్లను తగ్గించడానికి వీలు పడనున్నదని, దీంతో వృద్ధి మరింత పరుగులు పెట్టే అవకాశాలు కూడా ఉన్నాయని తన నివేదికలో వెల్లడింది. అధిక వర్షపాతం ప్రభావాన్ని ఇంకా పూర్తిగా అంచనావేయనప్పటికీ, ఆరోగ్యకరమైన వ్యవసాయ వృద్ధితో ఆహార ద్రవ్యోల్బణాన్ని అదుపులో ఉంచుతుందని భావిస్తున్నట్టు వెల్లడించింది. అంతర్జాతీయంగా క్రూడాయిల్ ధరలు తగ్గుముఖం పట్టడం, కమోడిటీ ఉత్పత్తులు కూడా చౌక కావడం కూడా కలిసిరానున్నదని పేర్కొంది. వడ్డీ కోతలు రెండుసార్లుపస్తుత ఆర్థిక సంవత్సరంలో రిజర్వుబ్యాంక్ రెండు సార్లు వడ్డీరేట్లను తగ్గించే అవకాశాలున్నాయని తెలిపింది. అమెరికా ఫెడరల్ రిజర్వు క్రమంగా వడ్డీరేట్లను తగ్గిస్తుండటంతో ఈ ప్రభావాన్ని తట్టుకోవడానికి ఆర్బీఐ కూడా వచ్చే సమీక్షల్లో పావు శాతం చొప్పున రేట్లను రెండు సార్లు తగ్గిస్తుందని ఆశిస్తున్నట్టు వెల్లడించింది. ఆ తర్వాతి రేట్లను ముట్టుకోకపోవచ్చని తెలిపింది.

# స్పీడ్ పోస్ట్ చార్జీల పెంపు ఇకపై ఓటీపీ చెబితేనే డెలివరీ

**అక్టోబర్ 1 నుంచి దేశవ్యాప్తంగా స్పీడ్ పోస్ట్ చార్జీల పెంపు**

**13 ఏళ్ల తర్వాత పెరిగిన నిర్వహణ ఖర్చులతో రేట్ల సవరణ**

**ఈ-కామర్స్ తరహాలో ఓటీపీ ఆధారిత డెలివరీ సేవలు ప్రారంభం**

**డెలివరీ సమయంలో ఆన్‌లైన్ పేమెంట్లు, ఎస్సెమ్మెస్ అలర్ట్‌ల సౌకర్యం**




విద్యార్థులకు స్పీడ్ పోస్ట్ చార్జీలపై 10 శాతం ప్రత్యేక తగ్గింపు

దేశవ్యాప్తంగా స్పీడ్ పోస్ట్ సేవలను వినియోగించే వారికి తపాలా శాఖ ఒక ముఖ్యమైన ప్రకటన విడుదల చేసింది. స్పీడ్ పోస్ట్ చార్జీలను పెంచుతున్నట్లు ప్రకటించగా, పెరిగిన కొత్త ధరలు అక్టోబర్ 1వ తేదీ (బుధవారం) నుంచి అమల్లోకి రానున్నాయి. అదే సమయంలో వినియోగదారులను ఆకట్టుకునేలా ఈ-కామర్స్ సంస్థల తరహాలో ఓటీపీ ఆధారిత డెలివరీ వంటి పలు ఆధునిక సేవలను కూడా ప్రవేశపెట్టింది. దాదాపు 13 ఏళ్ల తర్వాత స్పీడ్ పోస్ట్ చార్జీలను సవరించినట్లు తపాలా శాఖ తన ప్రకటనలో పేర్కొంది. చివరిసారిగా 2012లో రేట్లను మార్చారని, అప్పటి నుంచి నిర్వహణ వ్యయం గణనీయంగా పెరగడంతో చార్జీలను హేతుబద్ధీకరించాల్సిన అవసరం ఏర్పడిందని అధికారులు వివరించారు. ఈ చార్జీల పెంపుతో పాటు వినియోగదారులకు మెరుగైన, సురక్షితమైన సేవలు అందించేందుకు పలు కొత్త సదుపాయాలను అందుబాటులోకి తెచ్చింది. వీటిలో అత్యంత ముఖ్యమైనది ఓటీపీ ఆధారిత డెలివరీ. ప్రముఖ ఆన్‌లైన్ షాపింగ్ సంస్థల మాదిరిగానే ఇకపై పోస్ట్‌మ్యాన్‌కు ఓటీపీ చెబితేనే పార్సిల్‌ను డెలివరీ చేస్తారు. ఈ ప్రత్యేక సేవను పొందాలనుకునే వారు అదనంగా 5 రూపాయలు చెల్లించాల్సి ఉంటుంది. దీంతో పాటు పార్సిల్ బుకింగ్, డెలివరీ సమయంలో ఆన్‌లైన్‌లో డబ్బులు చెల్లించడం, ఎస్సెమ్మెస్ ద్వారా డెలివరీ సమాచారం తెలుసుకోవడం, రియల్ టైమ్ డెలివరీ అప్‌డేట్‌లు వంటివి కూడా ప్రారంభించింది. అంతేకాకుండా, 'రిజిస్ట్రేషన్' పేరుతో మరో కొత్త సేవను కూడా తీసుకొచ్చింది. దీనికి 5 రూపాయలు చెల్లించడం ద్వారా, పార్సిల్‌ను తాము సూచించిన వ్యక్తికి, నిర్దేశిత చిరునామాలోనే కచ్చితంగా అందజేసేలా చూసుకోవచ్చు. ఇదిలా ఉండగా, విద్యార్థులకు ఊరటనిచ్చేలా స్పీడ్ పోస్ట్ చార్జీలపై 10 శాతం రాయితీని కల్పిస్తున్నట్లు పోస్టల్ శాఖ ప్రకటించింది.

## గ్యాస్ ఏజెన్సీ నచ్చలేదా?.. ఇకపై కంపెనీనే మార్చేయండి!

**వంటగ్యాస్ కనెక్షన్లకు మొబైల్ పోర్టబిలిటీ తరహా సౌకర్యం**

**ఏజెన్సీతో పాటు గ్యాస్ కంపెనీని కూడా మార్చుకునే వెసులుబాటు**

**త్వరలోనే మార్గదర్శకాలు, అమలు తేదీపై ప్రకటన**



వంటగ్యాస్ వినియోగదారులకు త్వరలోనే ఒక శుభవార్త అందనుంది. మొబైల్ సిమ్ కార్డును నచ్చిన నెట్‌వర్క్‌కు మార్చుకున్నంత సులభంగా, ఇకపై గ్యాస్ కనెక్షన్‌ను కూడా ఇష్టమైన కంపెనీకి మార్చుకునే సరికొత్త అవకాశం రాబోతోంది. సర్వీసులో జాప్యం లేదా ఇతర ఇబ్బందులు ఎదురైతే, ఇకపై ఏజెన్సీతో పాటు ఏకంగా గ్యాస్ సరఫరా కంపెనీనే మార్చేసే వెసులుబాటు కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. ఈ కొత్త విధానం అమల్లోకి వస్తే, వినియోగదారులు తమ ప్రస్తుత గ్యాస్ కంపెనీ సేవలతో సంతృప్తిగా లేకపోతే మరో కంపెనీకి సులభంగా మారిపోవచ్చు. దీనినే 'ఇంటర్-కంపెనీ పోర్టబిలిటీ'గా వ్యవహరిస్తున్నారు. ఈ దిశగా పెట్రోలియం మరియు సహజ వాయువు నియంత్రణ బోర్డు (పీఎన్‌జీఆర్‌బీ) కీలక అడుగులు వేస్తోంది. ఈ ప్రతిపాదనపై ప్రస్తుతం వినియోగదారులు, గ్యాస్ కంపెనీలు, ఇతర భాగస్వామ్య పక్షాల నుంచి అభిప్రాయాలను సేకరిస్తున్నట్లు పీఎన్‌జీఆర్‌బీ వెల్లడించింది. అందరి నుంచి వచ్చిన సూచనలు, సలహాలను పరిశీలించిన తర్వాత, విధివిధానాలు, మార్గదర్శకాలను రూపొందిస్తామని బోర్డు తెలిపింది. ఆ తర్వాత దేశవ్యాప్తంగా ఈ సేవలను ఎప్పటి నుంచి అమలు చేయాలో ఒక తేదీని అధికారికంగా ప్రకటిస్తామని పేర్కొంది. గ్యాస్ కనెక్షన్ పోర్టబిలిటీ అనేది కొత్తదేమీ కాదు. కేంద్ర ప్రభుత్వం 2013లో పైలట్ ప్రాజెక్టుగా 24 జిల్లాల్లో, ఆ తర్వాత 2014లో 13 రాష్ట్రాల్లోని 480 జిల్లాలకు ఈ సేవలను విస్తరించింది. అయితే, ఆ విధానంలో కేవలం ఒకే కంపెనీ పరిధిలోని వేరే ఏజెన్సీకి మాత్రమే మారే అవకాశం ఉండేది. ఇప్పుడు ప్రతిపాదించిన విధానం ద్వారా వినియోగదారులకు ఏ కంపెనీ కనెక్షన్‌కైనా మారే పూర్తి స్వేచ్ఛ లభించనుంది.

## ఈ-కామర్స్‌లకు జీఎస్టీ జోష్




ప్రస్తుత పండుగ సీజన్‌లో ఈ-కామర్స్ సంస్థల విక్రయాలు రికార్డు స్థాయిలో నమోదయ్యాయి. జీఎస్టీ రేట్లను తగ్గిస్తూ కేంద్ర ప్రభుత్వం నిర్ణయానికి అనుగుణంగా అన్ని రకాల ఉత్పత్తుల ధరలు దిగిరావడంతో కొనుగోలుదారులు ఎగబడి కొనుగోళ్లు జరిపారు. ప్రస్తుత పండుగ సీజన్‌లో ఈ-కామర్స్ సంస్థల విక్రయాలు రికార్డు స్థాయిలో నమోదయ్యాయి. జీఎస్టీ రేట్లను తగ్గిస్తూ కేంద్ర ప్రభుత్వం నిర్ణయానికి అనుగుణంగా అన్ని రకాల ఉత్పత్తుల ధరలు దిగిరావడంతో కొనుగోలుదారులు ఎగబడి కొనుగోళ్లు జరిపారు. వీటికి తోడు పలు ఈ-కామర్స్ సంస్థలు ప్రత్యేక ఆఫర్లను ప్రకటించడంతో ఎలక్ట్రానిక్స్ అమ్మకాలు 23-25 శాతం వరకు పెరిగాయి. జీఎస్టీ సంస్కరణలు ఈ నెల 22 నుంచి అమలులోకి రావడంతో అతిపెద్ద స్క్రీన్ టీవీలు, మధ్యస్థాయి ఫ్యాషన్, ఫర్నిచర్ ప్రయోజనాలు నేరుగా కొనుగోలుదారులకు బదలాయించడంతో వీటి ధరలు భారీగా తగ్గాయని మార్కెట్ రీసర్చ్ రెడ్‌సీర్ తాజాగా వెల్లడించింది

## ఎన్‌టీపీసీ భారీ డివిడెండ్

ద్యుత్ ఉత్పత్తిలో అగ్రగామి ప్రభుత్వరంగ సంస్థయైన ఎన్‌టీపీసీ రూ.3,248 కోట్ల విలువైన డివిడెండ్‌ను కేంద్ర ప్రభుత్వానికి చెల్లించింది. ఇందుకు సంబంధించి చెక్‌ను విద్యుత్ శాఖ మంత్రి మనోహర్ లాల్‌కు ఎన్‌టీపీసీ సీఎండీ గుర్‌దీప్ సింగ్, కంపెనీ బోర్డు డైరెక్టర్లు అందచేశారు. విద్యుత్ ఉత్పత్తిలో అగ్రగామి ప్రభుత్వరంగ సంస్థయైన ఎన్‌టీపీసీ రూ.3,248 కోట్ల విలువైన డివిడెండ్‌ను కేంద్ర ప్రభుత్వానికి చెల్లించింది. ఇందుకు సంబంధించి చెక్‌ను విద్యుత్ శాఖ మంత్రి మనోహర్ లాల్‌కు ఎన్‌టీపీసీ సీఎండీ గుర్‌దీప్ సింగ్, కంపెనీ బోర్డు డైరెక్టర్లు అందచేశారు. గడిచిన ఆర్థిక సంవత్సరానికిగాను గతేడాది నవంబర్‌లో రూ.2,424 కోట్ల మధ్యంతర డివిడెండ్‌ను చెల్లించిన సంస్థ..ఈ ఏడాది ఫిబ్రవరిలో మరోసారి రూ.2,424 కోట్ల మధ్యంతర డివిడెండ్‌ను ప్రకటించింది. ఇలా డివిడెండ్ చెల్లింపులు జరపడం ఇది 32వ సారి. ప్రస్తుతం సంస్థ దేశవ్యాప్తంగా 84 వేల మెగావాట్ల విద్యుత్‌ను ఉత్పత్తి చేస్తున్నది.

## మహీంద్రా పండుగ ఆఫర్ రూ.2.5 లక్షలు



మహీంద్రా అండ్ మహీంద్రా పండుగ ఆఫర్‌ను ప్రకటించింది. జీఎస్టీ ప్రయోజనంతోపాటు పండుగ రాయితీని కలుపుకొని ఎంపిక చేసిన మాడళ్లను రూ.2.5 లక్షల తగ్గింపుతో విక్రయిస్తున్నది. వీటిలో 3ఎక్స్‌వో ధర రూ.2.56 లక్షల వరకు తగ్గించిన సంస్థ.. థార్ మాడల్ ధరను రూ.1.5 లక్షలు కోత పెట్టిం ది. ుహీంద్రా అండ్ మహీంద్రా పండుగ ఆఫర్‌ను ప్రకటించింది. జీఎస్టీ ప్రయోజనంతోపాటు పండుగ రాయితీని కలుపుకొని ఎంపిక చేసిన మాడళ్లను రూ.2.5 లక్షల తగ్గింపుతో విక్రయిస్తున్నది. వీటిలో 3ఎక్స్‌వో ధర రూ.2.56 లక్షల వరకు తగ్గించిన సంస్థ.. థార్ మాడల్ ధరను రూ.1.5 లక్షలు కోత పెట్టిం ది.ప్రస్తుత పండుగ సీజన్‌లో కొనుగోలుదారులను ఆకట్టుకోవడానికి ప్రత్యేక ప్రచార కార్యక్రమానికి శ్రీకా రం చుట్టిన సంస్థ.. రాయితీలను తెరపైకి తీసుకొచ్చింది. థార్ రూ.12.25 లక్షల ప్రారంభ ధరతో లభిస్తుండగా, ఎక్స్‌యూవీ700 రూ.13.66 లక్షల ధరతో లభిస్తున్నది. అలాగే రాక్స్ మాడల్‌పై రూ.1.33 లక్షల రాయితీ ఇస్తున్నది

## వెండి వెలుగులు.. మరో రూ.1900 పెరిగిన కిలో ధర



వెండి వెలుగులు జిమ్ముతున్నది. శుక్రవారం వెండి చారిత్రక గరిష్ఠ స్థాయికి ఎగబాకింది. కిలో వెండి ధర రూ.1,900 ఎగబాకి రూ.1,41,900 పలికింది. వెండి చరిత్రలో మునుపెన్నడు స్థాయికి ఎగబాకింది. వెండితోపాటు బంగారం పరుగులు పెట్టింది.ెండి వెలుగులు జిమ్ముతున్నది. శుక్రవారం వెండి చారిత్రక గరిష్ఠ స్థాయికి ఎగబాకింది. కిలో వెండి ధర రూ.1,900 ఎగబాకి రూ.1,41,900 పలికింది. వెండి చరిత్రలో మునుపెన్నడు స్థాయికి ఎగబాకింది. వెండితోపాటు బంగారం పరుగులు పెట్టింది. 10 గ్రాముల పుత్తడి ధర రూ.330 ఎగబాకి రూ.1,17,700 చేరుకున్నది.ప్రస్తుత పండుగ సీజన్ కావడంతో అతి విలువైన లోహాలకు డిమాండ్ భారీగా పెరిగిందని ఆల్ ఇండియా సరఫా అసోసియేషన్ వెల్లడించింది. వెండి ధరలు గురువారం తన రికార్డు స్థాయి రూ.1.40 లక్షలకు చేరుకున్న విషయం తెలిసిందే. అంతర్జాతీయ మార్కెట్లో ఔన్స్ గోల్డ్ ధర స్వల్పంగా తగ్గి 3,744.75 డాలర్లకు పడిపోగా, వెండి 45.03 డాలర్లకు పరిమితమైంది

తెలంగాణ సేన
TELANGANA SENA TELUGU DAILY
మంగళవారం 30 - 09 - 2025




# ధన పిశాచి వచ్చేస్తుంది..

## సుధీర్ బాబు జటాధర నుంచి సోనాక్షి సిన్హా లుక్ వైరల్

హిట్టు, ఫ్లాపులతో సంబంధం లేకుండా చేసే యాక్టర్లలో ఒకరు టాలీవుడ్ నటుడు సుధీర్ బాబు ఈ టాలెంటెడ్ యాక్టర్ నటిస్తోన్న సూపర్ న్యాచురల్ థ్రిల్లర్ జటాధర వెంకట్ కల్యాణ్ కథనందిస్తూ దర్శకత్వం వహిస్తున్నాడు. ఈ మూవీ నవంబర్ 7న తెలుగు, హిందీ భాషల్లో గ్రాండ్‌గా విడుదల కానుంది. కాగా మేకర్స్ తాజాగా ఈ మూవీ సాంగ్ అప్‌డేట్ అందించారు. ఈ విజయదశమి అక్టోబర్ 1 ధన పిశాచి వస్తుంది. చెడు నయా అవతారాన్ని చూసేందుకు రెడీగా ఉండండి.. అంటూ మేకర్స్ సోనాక్షి సిన్హా పోస్టర్‌ను విడుదల చేశారు. పోస్టర్ చూస్తుంటే ఇందులో సోనాక్షి సిన్హా డబ్బు పిచ్చి ఉన్న వ్యక్తి పాత్రలో కనిపించబోతున్నట్టు తెలుస్తోంది. మొత్తానికి తాజా లుక్‌తో సినిమాపై హైప్ అమాంతం పెంచేస్తున్నారు మేకర్స్. ఇటీవలే ఈ మూవీ నుంచి సోల్ ఆఫ్ జటాధర ట్రాక్ ప్రోమోను విడుదల చేయగా.. ఓం నమ : శివాయ్ అంటూ సాగుతున్న ప్రోమో గూస్‌బంప్స్ తెప్పిస్తోంది. ఇప్పటికే లాంచ్ చేసిన పోస్టర్లలో ఓ వైపు శివుడు మరోవైపు చేతిలో త్రిశూలాన్ని పట్టుకున్న సుధీర్‌బాబు, ఇంకోవైపు ఉగ్రరూపంలో కనిపిస్తున్న సోనాక్షి సిన్హా లుక్స్ సినిమాపై అంచనాలు పెంచేస్తున్నాయి. ఈ మూవీలో బాలీవుడ్ భామ సోనాక్షి సిన్హా ఫీ మేల్ లీడ్ రోల్ పోషిస్తుండగా.. శిల్పా శిరోద్కర్ కీలక పాత్రలో నటిస్తోంది.

# ఫ్యామిలీతో కలిసుండట్లే.. సెపరేట్‌గా జీవిస్తున్నా..

మెగా హీరో వరుణ్ తేజ్– లావణ్య త్రిపాఠి ఈ మధ్యే పేరెంట్స్‌గా ప్రమోషన్ పొందారు. ఈ జంటకు మగపిల్లాడు జన్మించాడు. అత్తగా ప్రమోషన్ పొందడంతో నిహారిక ఆనందానికి అవధుల్లేకుండా పోయాయి. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న నిహారిక అత్తగా ఫుల్ బిజీ అయ్యానంటోంది. ఆమె మాట్లాడుతూ.. మా అన్నకు కొడుకు పుట్టినప్పటినుంచి నాకెవరూ పనులు చెప్పడం లేదు.

సెపరేట్‌గా ఉంటున్నా..

ఎందుకంటే నేనెప్పుడూ వాడిని ఎత్తుకునే ఉంటున్నాను. లేకపోతే నీళ్లు తీసుకురాపో, ఆ పని చేయి అంటూ ఏదో ఒకటి చెప్తూనే ఉంటారు. వాడు పెద్దయ్యాక యాక్టర్ అవుతానంటే మాత్రం కచ్చితంగా నా బ్యానర్‌లోనే సినిమా తీస్తాను. ప్రస్తుతం నేను సెపరేట్‌గా ఉంటున్నాను. అలా అని కుటుంబానికి దూరంగా ఉండను. రెండురోజులకోసారైనా కచ్చితంగా ఇంట్లోవాళ్లందరినీ కలుస్తాను. ఎందుకంటే వీళ్లే నా జీవితం. హీరోయిన్‌గా సినిమా చేస్తా కుటుంబసభ్యుల ముందుకు వెళ్లానంటే నా ఒత్తిడినంతా మర్చిపోతాను. నా మొదటి సినిమా 'ఒక మనసు'లో నేనంత బాగా నటించలేదు. ఆ మూవీ కోసం నేను చాలా కష్టపడ్డాను. కానీ, అప్పుడు నాకు 20 ఏళ్లే! హీరోయిన్‌గా ఏదైనా మంచి సినిమా ఆఫర్ వస్తే చేయాలనుకుంటున్నాను. ఈ మధ్య వచ్చినవాటిలో మిరాయ్ మూవీ నచ్చింది. ఇటీవలే పుస్తకాలు చదవడం కూడా మొదలుపెట్టాను అని నిహారిక చెప్పుకొచ్చింది.



# పవర్ స్టార్ మానియా ..

## రెండు రోజుల్లో వంద కోట్ల కలెక్షన్స్ రాబట్టిన ఓజీ



పవర్ స్టార్ పవన్ కల్యాణ్ లేటెస్ట్ గ్యాంగ్‌స్టర్ డ్రామా బాక్సాఫీస్ వద్ద సెన్సేషన్ క్రియేట్ చేస్తోంది. భారీ అంచనాల నడుమ రిలీజ్ అయిన ఈ సినిమా, తొలి రోజు నుంచే పవర్‌ఫుల్ కలెక్షన్లతో దూసుకెళ్తోంది. అభిమానులు ఎంతగానో ఎదురుచూసిన ఈ చిత్రానికి అనూహ్యమైన స్పందన లభిస్తోంది. ఫస్ట్ డే ప్రీమియర్స్‌తో కలిపి %ూ+% సినిమా వరల్డ్‌వైడ్ ?154 కోట్ల గ్రాస్ కలెక్షన్స్ నమోదు చేయడం పవన్ కెరీర్‌లోనే సరికొత్త రికార్డుగా నిలిచింది. బిగ్గెస్ట్ ఓపెనింగ్ డే గ్రాస్ కలెక్షన్స్‌లో పవన్‌కి ఇదే అత్యధికం. రెండు రోజుల ఇండియా కలెక్షన్స్ చూస్తే.. ప్రీమియర్స్ కలెక్షన్: ?21 కోట్లు, ఫస్ట్ డే (గురువారం): ?63.75 కోట్లు, సెకండ్ డే (శుక్రవారం): ?19.25 కోట్లు మొత్తంగా 2 రోజుల్లో ఇండియాలో నెట్ కలెక్షన్లు: ?104 కోట్లు.ఈ ఫీటుతో పవన్ తన కెరీర్‌లోనే వేగంగా ?100 కోట్ల క్లబ్‌లోకి ఎంట్రీ ఇచ్చిన హీరోగా నిలిచారు. పవన్ కల్యాణ్ క్రేజ్ దేశాన్ని దాటి విదేశాల్లోనూ స్పష్టంగా కనిపిస్తోంది. ఓవర్సీస్ బాక్సాఫీస్ వద్ద %ూ+% తొలి రోజు నుంచే 4 మిలియన్ డాలర్ల మార్క్ అందుకొని, రెండో రోజు 4.2 మిలియన్ డాలర్స్ దాటి దూసుకెళ్తోంది. త్వరలోనే 5 మిలియన్ మార్క్ చేరే అవకాశం ఉందని ట్రేడ్ వర్గాలు విశ్లేషిస్తున్నాయి. డైరెక్టర్ సుజీత్ పవన్ ఫ్యాన్స్‌కు కావాల్సినటువంటి స్టైల్, యాక్షన్, ఎమోషన్ అన్నీ సమతుల్యంగా మిళితం చేశారు. పవన్ యాక్టింగ్, ఆయన గంభీరత, స్టైల్ స్క్రీన్ మీద చూసి చప్పట్లు కొట్టించేలా ఉన్నాయి. పవర్‌ఫుల్ డైలాగ్స్, ఎలివేషన్స్‌కు ఎస్.ఎస్. తమన్ అందించిన బ్యాక్‌గ్రౌండ్ స్కోర్, పాటలు గూస్‌బంప్స్ తెప్పించాయి. పవన్ సరసన ప్రియాంక మోహన్ కథానాయికగా నటించగా, విలన్ పాత్రలో ఇమ్రాన్ హష్మీ నటించి మెప్పించారు. ప్రకాష్ రాజ్, అర్జున్ దాస్, శ్రియా రెడ్డి, హరీష్ ఉత్తమన్ ముఖ్య పాత్రల్లో నటించారు.ఈ రికార్డ్ పట్ల సోషల్ మీడియాలో ఫ్యాన్స్ తెగ సంతోషం వ్యక్తం చేస్తున్నారు. "ఇది మాస్ రాంపేజ్%ౌ% రికార్డుల మోత" అంటూ కామెంట్స్ చేస్తున్నారు. "ఇదే పవన్ మ్యానియా అంటూ రచ్చ చేస్తున్నారు.



# 'స్పిరిట్' వైరల్.. ప్రభాస్ తండ్రిగా 'స్టార్ హీరో'!

హీరో ప్రభాస్ డైరెక్టర్ సందీప్‌రెడ్డి వంగా కాంబినేషన్‌లో వస్తున్న భారీ చిత్రం 'స్పిరిట్'... ఈ ప్రాజెక్ట్ గురించి ప్రకటన వచ్చిన సమయం నుంచి ఎలాంటి వార్త వచ్చినా సరే క్షణాల్లోనే వైరల్ అయిపోతుంది. అయితే, తాజాగా ఈ చిత్రానికి సంబంధించిన ఒక వార్త సోషల్ మీడియాలో ట్రెండ్ అవుతుంది. ఈ మూవీలో ప్రభాస్ తండ్రిగా మెగా హీరో నటించబోతున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఈ సినిమాలో త్రిప్తి డిమ్రి హీరోయిన్‌గా నటిస్తున్న విషయం తెలిసిందే. సోషల్ మీడియాలో వస్తున్న తాజా నివేదికల ప్రకారం.. స్పిరిట్ చిత్రంలో మెగాస్టార్ చిరంజీవి నటిస్తున్నారని తెలుస్తోంది. ఈ ప్రాజెక్ట్ షూటింగ్ కోసం ఇప్పటికే ఆయన డేట్స్ ఇచ్చారని, ఈ సినిమాలో ప్రభాస్ తండ్రిగా ఆయన కనిపిస్తారని సమాచారం. ఇందులో ఆయన పాత్రకు చాలా ప్రాముఖ్యత ఉంటుందని టాక్. సందీప్‌రెడ్డి యానిమల్ సినిమాలో కూడా తండ్రి పాత్రకు చాలా ఎక్కువ ప్రాధాన్యతే ఉంటుంది. ఇదే క్రమంలోనే స్పిరిట్ మూవీలో ప్రభాస్ ఫాదర్ పాత్రకు కూడా ఎక్కువ స్పేస్ ఉంటుందని ఇండస్ట్రీలో ప్రచారం ఉంది. సందీప్ రెడ్డికి ఇష్టమైన నటుడు చిరంజీవి ఆయనతో ఒక ఫుల్ లెన్త్ సినిమా ఛాన్స్ వస్తే చేయాలని ఉందని కూడా చెప్పారు. ఇంతలో ఇలా స్పిరిట్‌లో చిరు భాగమైతే ఆయన సంతోషానికి హద్దులు ఉండవని చెప్పవచ్చు. సందీప్ ఆఫీస్‌తో పాటు తన ఇంట్లో కూడా చిరు ఫోటో ఉంటుంది. అంతలా మెగాస్టార్‌ను సందీప్‌రెడ్డి ఇష్టపడుతాడు. చిరంజీవి కూడా సందీప్, ప్రభాస్ ఇద్దరినీ చాలా ఇష్టపడుతారు. ఈ కాంబినేషన్ సెల్యులాయిడ్‌పై స్థిరపడితే.. ఇంకేముంది బాక్సాఫీస్ కలెక్షన్స్ మోత మోగాల్సిందే.. ఈ కాంబినేషన్ సినిమా వ్యాపారం పరంగా కూడా పాన్ ఇండియా రేంజ్‌లో చాలామందిని ఆకర్షిస్తుంది. అదనంగా, ఈ చిత్రంలో ప్రభాస్, సంజయ్ దత్ అన్నదమ్ములుగా కనిపిస్తారని ప్రచారం కూడా జరుగుతోంది. వారిద్దరూ ఇప్పటికే రాజా సాబ్ కోసం పనిచేస్తున్నారు. ఇప్పుడు, అందరి మనస్సులో వచ్చే పెద్ద ప్రశ్న ఏమిటంటే, చిరంజీవి ఈ చిత్రంలో భాగం కావడానికి ఖచ్చితంగా అంగీకరిస్తారా? ఇదే సందేహం చాలామందిలో ఉంది. నిజమే అయితే, ఫ్యాన్స్‌కు పండగే అవుతుంది. ప్రస్తుతానికి విశ్వంభర, మన శంకర వర ప్రసాద్ సినిమాలతో చిరంజీవి బిజీగా ఉన్నారు. రామ్ చరణ్, సందీప్ కాంబినేషన్‌లో ఒక సినిమా రానుందన కూడా కొద్దిరోజులుగా ప్రచారం ఉంది. అయితే, పెద్ది సినిమా తర్వాత ఈ మూవీ ఉంటుందని టాక్.



# అనుదీప్‌తో సినిమా చేస్తున్నా.. కామెడీ చేయడం చాలా కష్టమైన పని

శ్రీవిష్ణు నటించిన అల్లూరి సినిమాతో తెలుగు ప్రేక్షకులకు హాయ్ చెప్పింది అస్సామీ సుందరి కయాదు లోహర్ . ఈ ఏడాది ప్రదీప్ రంగనాథన్ నటించిన డ్రాగన్ మూవీతో కోలీవుడ్‌లోకి ఎంట్రీ ఇచ్చింది. ఈ ముద్దుగుమ్మ జాతిరత్నాలు డైరెక్టర్ అనుదీప్‌తో సినిమా చేస్తుందట. ఈ విషయాన్ని ఓ ఇంటర్వ్యూలో షేర్ చేసుకుంది. అంతేకాదు కామెడీ చేయడం ఎంత కష్టమో చెప్పింది కయాదు లోహర్. నేను అనుదీప్ డైరెక్షన్‌లో వస్తోన్న ఓ సినిమాలో నటిస్తున్నా. ఈ మూవీ పూర్తిగా కామెడీ బ్యాక్‌డ్రాప్‌లో సాగుతుంది. సినిమాలోని చాలా డైలాగ్స్ షూటింగ్ స్పాట్‌లో ఆలోచించి రాసినవే. ప్రతీ ఐదు నిమిషాలకోసారి వచ్చే సీన్ కొత్తగా చాలా ఎంటర్‌టైనింగ్‌గా ఉంటుందంటూ చెప్పుకొచ్చింది కయాదు లోహర్. కామెడీ చేయడం చాలా కష్టమైన పని. ఎందుకంటే నేను అనుదీప్ సార్‌తో ఓ సినిమా చేస్తున్నా. కామెడీ చాలా కష్టమని తెలుసుకున్నా. ఎందుకో నాకు తెలియదు కానీ దానికి భాష కూడా ముఖ్యమే. మీకు భాష తెలిసినప్పుడు దాని అర్థమేంటో.. ఆ సంస్కృతి ఏంటో మీకు తెలుస్తుంది. తద్వారా కామెడీ కూడా సహజంగానే వస్తుంది. సంస్కృతితోపాటు ప్రేక్షకుల నాడి తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంటుంది. నాకు నవ్వించే స్వభావం ఉందని నమ్ముతా. కానీ కామెడీ చేయాల్సి వస్తే మాత్రం అది చాలా కష్టమైన పని. అది షూటింగ్ చేసేటప్పుడు చాలా చాలా కష్టంగా ఉంటుంది. ప్రతీ పంచ్ సరిగ్గా వేయాలి.. ప్రతీ టేక్‌ను సరైన విధంగా వచ్చేలా చూసుకోవాలి. కామెడీ అనేది స్క్రిప్ట్‌పై ఆధారపడే కాకుండా స్పాట్‌లో ఆయన (అనుదీప్)చాలా డైలాగ్స్‌తో రాస్తుంటారు. నాకు ఒక డైలాగ్ ఉందంటే మళ్లీ ఐదు నిమిషాల తర్వాత మరో డైలాగ్ వస్తుంటుంది. ఈ సంభాషణలు, కామెడీ ప్రతీ సారి కొత్తగా మారుతూనే ఉంటాయి. ఒక నా భాష (అస్సామీ)లో కామెడీ చేస్తే అంత కష్టం కాదు. కానీ వేరే భాషలో చేయాలంటే చాలా కష్టం అంటూ చెప్పుకొచ్చింది కయాదు లోహర్. ఇప్పుడీ కామెంట్స్ నెట్టింట వైరల్ అవుతుండగా.. ఇంతకీ అనుదీప్ కయాదు లోహర్‌ను ఎలా చూపించబోతున్నాడన్నది సర్వత్రా ఆసక్తి నెలకొంది. కయాదు లోహర్ 2021లో ముగిల్‌పేట అనే కన్నడ మూవీతో ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చింది. ఆ తర్వాత మలయాళంలో పాథోన్‌పథం నూట్టుండు సినిమాలో నటించిన ఈ బ్యూటీ అనంతరం శ్రీ విష్ణు సరసన 'అల్లూరి' చిత్రంతో టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇచ్చింది. మరోవైపు మరాఠీలో కూడా నటించింది.

Editor, printed and owned by Bommarboyina Venkanna, Associate Editor K Rajendra Prasad "office: Amber Nagar, Parshigutta, Secundrabad, Cell.no: 099592 36324, 9912824332